వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 21, అక్టోబర్, 2022 16 పేజీలు

## క్రీడలలో గెలుపోటములు సహజం



పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలి

క్రీడ ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్

16లో..



2 లో..

### పార్కింగ్ స్థలాలకు
# రాజకీయ రంగు

- నిర్లక్ష్యపు నీడలో మున్సిపల్ అధికారులు
- నెలవారి ఆదాయం దోచుకుంటున్న యజమానులు
- ట్రాఫిక్ పోలీసులతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

మహబూబాబాద్, ప్రభాతవార్త: కొంతమంది వ్యాపారస్తులు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్లలో పెద్ద పెద్ద భవనాలు వ్యాపార సంస్థలకు అద్దెకు ఇచ్చి వారి నుండి నెలసరి ఆదాయంగా లక్షల్లో తీసుకుంటున్నారు. ఇలాంటి సమయంలో మున్సిపల్ అధికారులు వ్యాపార సంస్థలకు అద్దెకు ఇచ్చిన భవనాల ప్రాంతంలో ఖచ్చితంగా పార్కింగ్ స్థలాలతో పాటు ఇతర సౌకర్యాలు కల్పించిన తర్వాతనే భవనాలకు అనుమతులు ఇవ్వాలి. అలా కాకుండా కొంతమంది అధికారుల చేతివాటం లేదా రాజకీయ నాయకుల ఒత్తిళ్ల వలనేమో గాని వెంటనే వ్యాపారస్తులకు అనుమతులు ఇస్తారు.

### కంటి చూపు మెరుగుకు
# సీతాఫలం

- వ్యాధుల రక్షణకు దోహదం
- అధిక రక్తపోటును నివారిస్తుంది
- భగ్గుమంటున్న శీతాఫలం ధరలు
- డజను ఒక్కంటికి రూ.500లు

రఘునాథపాలెం, ప్రభాతవార్త: పూర్వీకుల కాలం నుంచి ఇండ్ల పరిసరాలు,ఇండ్లల్లో చుట్టు పక్కల నోరూరించే శీతాఫలం చెట్లు ఆరోగ్యానికి మేలు చేస్తాయని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి చెట్లుగా పెరిగి కాయలు కాసిన అనంతరం వాటిని చెట్టు మీదనే పండిన పండ్ల కోసం తాపత్రయపడేవారు.మరో వైపు కాయలను కోసి మాగపెట్టి ఉదయం పూట రోజువారీగా తిన్న సందర్భాలు ఉన్నాయి. ఆరోగ్యానికి శ్రీరామరక్ష శీతాఫలం తింటే మేలు చేసే పోషకాలు దాగుంటాయని పూర్వీకులు, పెద్దలు చెబుతుండేవారు. శీతాకాలంలో లభించే ఈ రుచికరమైన పండును చాలా మంది ఇష్టంగా తింటారు.



2 లో..

### బోల్తా పడిన లారీలు
# నిలిచిన వాహనాలు

తాడ్వాయి, ప్రభాతవార్త : ఇసుక లోడ్‌తో వెళ్తున్న లారీలు తాడ్వాయి సమీపంలోని కొండపర్తి వద్ద హైవే రోడ్డుపై బోల్తా పడ్డాయి. బోల్తా పడిన లారీలను క్రేన్‌లతో తీస్తుండగా అవి కూడా బోల్తా పడి రోడ్డుకు అడ్డంగా జారాయి. దీంతో కొండపర్తి నుండి అవతల పసరా దాకా 10 కిలోమీటర్లు .. ఇటు తాడ్వాయి దాకా ఐదు కిలోమీటర్ల దూరం బస్సులు, ఇసుక లారీలు, చిన్న చిన్న వాహనాలు నిలిచిచాయి.

- పసరా - తాడ్వాయి మధ్యలో ట్రాఫిక్ జాం
- కొండపర్తి నుండి తాడ్వాయి వరకు కదలని వాహనాలు
- రెండు రోజులకు ఒకసారి ప్రయాణికులకు అవస్థలు
- మేడారం మీదుగా పసరా ద్వారా వెళ్తున్న వాహనాలు
- రాత్రంతా అడవిలో వాహనాలు ఉండాల్సిందే ..
- ఎప్పుడు బాగుపడుతుందో .. ఏమో ..?



2 లో..

### ధాన్యం కొనుగోలుకు
# ఏర్పాట్లు చేయాలి



జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

16లో..

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ: ధాన్యం కొనుగోలుకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.

### బడిపంతులుగా
# బాస్

### మన్యం పిల్లల చదువుకు మురిసిన కలెక్టర్

### సమ్మక్క సారలమ్మల పాఠ్యాంశం బోధన



2లో..

ప్రభాతవార్త ప్రతినిధి మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లాలో అత్యంతంగా వెనకబడిన, బాహ్య ప్రపంచానికి ఇంకా బహు దూరంలో ఉన్న మన్యం ప్రాంతం గంగారం మండలంలోని గంగారం, కోమట్లగూడెం ప్రాథమిక పాఠశాలలో గురువారం జిల్లాకలెక్టర్ కె శశాంక ప్రాథమిక స్థాయి పాఠశాల విద్యార్థులతో

# పార్కింగ్ స్థలాలకు రాజకీయ రంగు

(మొదటి పేజీ తరువాయి..)

దీంతో సామాన్య ప్రజలు, వాహనదారులు వ్యాపార సంస్థల వద్ద వాహనాలకు పార్కింగ్ స్థలాలు లేకపోడవడంతో రోడ్డుకు ఇరువైపుల వాహనాలను నిలపడంతో ట్రాఫిక్ పోలీసులు జరిమానా విధించడమే కాకుండా పోలీసు స్టేషన్‌కు కూడా తీసుకెళ్లిన సందర్భాలున్నాయి. ఇలాంటి సమయంలో ఆ ఇబ్బందులు వాహనదారులకు మరియు సామాన్య ప్రజలకు అంతా ఇంతా కాదు. అధికారులు వ్యాపార సంస్థల వద్ద పార్కింగ్ స్థలాలు తప్పనిసరిగా కేటాయించాలని సంబంధిత వ్యాపారస్తులకు ఆదేశాలు ఇస్తే ఆ వ్యాపారికి ఉన్న రాజకీయ పలుకుబడితో కొంతమంది ప్రజా ప్రతినిధుల ద్వారా ఒత్తిడులు తీసుకువస్తున్న అధికారులపై ఇబ్బందులకు గురి చేసే సందర్భాలున్నాయని అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ సమస్య లేకుండా ఉండాలంటే ఖచ్చితంగా వ్యాపార సంస్థల వద్ద రోడ్డుకు ఇరువైపుల పార్కింగ్ స్థలాలు ఏర్పాటుచేయాలని వాహనదారులు, సామాన్య ప్రజలు అధికారులను కోరుతున్నారు.

### నా వాహనానికే పార్కింగ్ స్థలం లేదు

### యూనియన్ బ్యాంక్ (ఆంధ్రా బ్యాంకు) మేనేజర్ నరేష్

జిల్లా కేంద్రంలోని నెహ్రూ సెంటర్ ప్రాంతంలో ఉన్న యూనియన్ బ్యాంక్ వద్ద పార్కింగ్ స్థలం లేక నా వాహనానికే ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. బ్యాంకు కింది భాగంలో కొంత పార్కింగ్ స్థలం ఉన్నప్పటికీ చిన్న చిన్న వాహనాలు తీయాలంటే రోడ్డు పైనే వాహనాలు ఉండడంతో ఇబ్బంది అవుతుంది. బ్యాంకుకు పార్కింగ్ స్థలం అనుమతులు ఉన్నా ఆ స్థలాన్ని అద్దెకు ఇచ్చారు. ఈ విషయాన్ని గతంలోనే భవన యజమానికి చెప్పినా ఎలాంటి స్పందన లేదు.

# బోల్తా పడిన లారీలు నిలిచిన వాహనాలు

(మొదటి పేజీ తరువాయి..)

మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో లారీలు బోల్తా పడిన సంఘటన జరిగింది. దీంతో పసరా – తాడ్వాయి మధ్యలో ట్రాఫిక్ జామ్ అయ్యింది. కిలోమీటర్ వరకు వాహనాలు అడవిలోనే నిలిచిపోవడంతో బస్సులు, ఆటోలు, ఇతర వాహనాలు ఇసుక లారీల మధ్యలోనే చిక్కుకున్నాయి. వాహనాలు వెనక్కి పోయే విదంగా లేకుండా పోయింది. ఈ సంఘటన ప్రతిరోజు చోటుచేసుకుంటుంది. బుధవారం జలగలంఛ వద్ద ఇసుక లారీలు ఢీ కొని డ్రైవర్‌కు తీవ్రగాయాలయ్యాయి. సీరియస్‌గా ఉండడంతో మోటార్‌బైక్‌పై తీసుకుని తాడ్వాయికు చేరుకుని, ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం అంబులెన్స్‌లో వరంగల్ తరలించారు.

### మేడారం అర్చిగేట్ మీదుగా తరలింపు

పసరా – తాడ్వాయి మధ్యలో ట్రాఫిక్ జాం కావడంతో తాడ్వాయిలోని అర్చిగేట్ నుండి మేడారం మీదుగా వాహనాలను తరలించారు. ప్రస్తుతానికి తాడ్వాయి నుండి వాహనాలు, పసరా వైపు వెళ్ళకుండా పోలీసులు బార్‌కేడ్‌లను ఏర్పాటు చేశారు. పసరా నుండి మేడారం మీదుగా వాహనాలు వెళ్ళాలంటే ఈ రోడ్డు కూడా గుంతలు పడి అధ్వానంగా మారింది. ఏది ఏమైనప్పటికి వాహనాల రాకపోకలు సాగుతున్నాయి. వెంగళాపురం, ప్రాజెక్టు నగర్, మేడారంలోని ఇంగ్లీష్‌మీడియం పాఠశాల వద్ద రోడ్డంతా గుంతలు పడింది. అయినప్పటికి రాకపోకలు సాగిస్తున్నారు. జిల్లా పాలన అధికారులు పట్టించుకోకుండా పోయిందని ఆరోపణలు వస్తున్నాయి. బోల్తా పడిన లారీలను తొలగించుటకు పోలీసులు సాయ శక్తులా కృషి చేస్తున్నారు. ఎప్పుడు ట్రాఫిక్ జాం ఏర్పడిన పోలీసు సేవలు అభినందనీయంగా ఉన్నాయని స్థానికులు, పలు గ్రామాల ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా జిల్లా ప్రజలు చొరవ తీసుకుని రోడ్డు బాగు చేయించాలని కోరుతున్నారు. జలగలంఛ రోడ్డుకు ఎప్పుడు మోక్షం వస్తుందోనని, సందేహాలు వ్యక్తమవుతున్నాయి.





# బడిపంతులుగా బాస్

(మొదటి పేజీ తరువాయి..)

అభ్యసన సామర్థ్యాన్ని పరీక్షించి. చదవడం రాయడలో జిల్లాకలెక్టర్ ఉపాద్యాయుడుగా మారి నేలపై కూర్చుని పిల్లలతో మమేకమై వారిలో ఒకడిగా మారి చదువుపై మెళుకువలను నేర్పించాడు. కలెక్టర్ అనే సంగతి కలెక్టర్ మర్చిపోగా పిల్లలు కూడా కలెక్టరుగా కాకుండా తమకు పాఠాలు బోదించే ఉపాద్యాయుడుగానే బావించడం వల్లనే ఏలాంటి బెరికు లేకుండా కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు తడబడకుండానే సమాదానం చెప్పడంతో పిల్లలలోని ప్రతిభను చూసి కలెక్టర్ సంబర పడటంతో పాటు అ చిన్నారులను కలెక్టర్ అబినందించాడు. మౌళిక బాష, గణిత సామర్థ్యాలను( ఎఫ్‌ఎల్‌ఎన్) ప్రాథమిక స్థాయి విద్యారులలో పెంపొందించేందుకు గాను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ,,తొలిమెట్టు,, యాప్ రిజిస్ట్రేషన్ అమలుకు గంగారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, కోమట్లగూడెం ప్రాథమిక పాఠశాలలో కలెక్టర్ పరిశీలించారు. గంగారం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 5వ, తరగతి విద్యార్థిని సుష్మిత వద్దకు కలెక్టర్ వెళ్లి నేలపై కూర్చుని సమ్మక్క సారలమ్మల పాఠ్యాంశాన్ని చదించి అనంతరం వెంటనే అపాఠంలోని ప్రశ్నలను అడగ్గా అచిన్నారి జవాబులు సరిగ్గా చెప్పడంతో కలెక్టర్ అబ్బురపడ్డాడు. అనందం వ్యక్తం చేసి సుష్మితను అబినందించాడు. అదేవిదంగా కోమట్లగూడెం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 5వ, తరగతి విద్యార్థిని లాస్విత్, 3వ, తరగతి విద్యార్థిని కావేరిల అభ్యసన సామర్థ్యాన్ని పరీక్షించి గణితం ,ఇంగ్లీష్, పాఠ్యాంశాలలోని ప్రశ్నలు అడిగి అభ్యసన మెళుకువలనే నేర్పించారు. సాక్షాత్తు జిల్లా పెద్దసారే వచ్చి తమ బిడ్డల చదువును తెలుసుని చిన్నారులను మెంచుకోడం

### పట్ల గిరిజనులు అనందం వ్యక్తం చేశారు.

### ఇంకా నేలపైననే గిరిజన బిడ్డలచదువు

### కలెక్టర్ సారు బేంచీలు ఇప్పించండి

ఇప్పటికి గిరిజనప్రాంతాలలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న చిన్నారులు నేలపైననే కూర్చుని చదుకునే పరిస్థితే ఉంది. జిల్లాకలెక్టర్ గురువారం రెండు ప్రాథమిక పాఠశాలలను సందర్శించగా గిరిజన పిల్లలు నేలపైననే కూర్చుని చదువుకుంటున్నారు. దీంతో కలెక్టర్‌కు కూడా ఉపాద్యాయుగా మారడంతో అ విద్యార్థులకు విద్యను బోదించడం అదేవిదంగా చదించడం ప్రశ్నలు రాబట్టడం కోసం తప్పలేదు కలెక్టర్‌కూడా నేలపైననే కూర్చుని బోదించాల్సి వచ్చింది. కలెక్టరే అ పాఠశాలల్లో బేంచీలు లేని విషయం స్వయంగా చూశారు .దీంతో కలెక్టర్ ఈ గిరిజన చదువుల బిడ్డలపట్ల సానుకూలంగా స్పందించి బేంచీలు ఇప్పించాలని గిరిజనులు కోరుతున్నారు.

# పట్టుదలతో లక్ష్యాన్ని సాదించాలి

## క్రీడ ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్

**ఏటూరు నాగారం, అక్టోబరన 20, ప్రభాతవార్త:**

క్రీడలలో గెలుపు, ఓటములు సహజమని, పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలని ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆధిత్య అన్నారు. స్థానిక కొమరం భీం స్టేడియంలో మూడవ రాష్ట్ర స్థాయి గిరిజన క్రీడోత్సవాల ముగింపు సమావేశానికి ముఖ్య అతిధిగా కలెక్టర్ కృష్ణ ఆధిత్య హాజరైయ్యారు. ఈ సందర్భంగా క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అంకిత్ తో కలిసి బహుమతులు, మెడల్స్, సర్టిఫికెట్స్, షీల్డ్స్‌ను అందజేశారు. మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా గిరిజన క్రీడలను స్థానిక ఐటీడీఏ అధికారులు, సిబ్బంది సమన్వయంతో నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా అండర్ 17 ఇయర్స్ 1400 మీటర్ల విభాగంలో ప్రథమ బహుమతి ఎస్. శ్రీవల్లిక భద్రాచలం, ద్వితీయ బహుమతి ఎం. శైలజ ఏటూర్‌నాగారం, తృతీయ బహుమతి బి. దుర్గ ఏటూర్‌నాగారం, షార్ట్ పుట్ విభాగంలో ప్రథమ బహుమతి ఎం. అరుణశ్రీ, ఆశీఫాబాద్, ద్వితీయ బహుమతి ఎం. కృష్ణవేణి ఆసీఫాబాద్, తృతీయ బహుమతి పి. అనురాధ ఉట్నూరు, కేరమ్స్ విభాగంలో ప్రథమ బహుమతి డి. మాధవి భద్రాచలం, ఉట్నూరు 2 కి చెందిన కె. శైలజ ద్వితీయ బహుమతి, ఉట్నూరు -1 కి చెందిన కె. రాజేశ్వరికి తృతీయ బహుమతులు కైవశం చేసుకున్నారు. అండర్ 14 ఇయర్స్ 400 మీటర్స్ విభాగంలో అషీఫాబాద్‌కు చెందిన అంజలి ప్రథమ బహుమతి, ఏటూర్‌నాగారానికి చెందిన ఎం. వైష్ణవి ద్వితీయ బహుమతి, ఉట్నూరు -1 కు చెందిన మూర్తి భాయ్ తృతీయ బహుమతి, 14 ఇయర్స్ 400 మీటర్ల బాలుర విభాగంలో ప్లేయిన్ ఏరియా -1 కు చెందిన కె. ఆకాష్ ప్రథమ బహుమతి, ప్లేయిన్ ఏరియా -1 కు చెందిన బి. హుస్సేన్‌కు ద్వితీయ బహుమతి, ఏటూర్‌నాగారానికి చెందిన ఎం. సతీష్‌కు తృతీయ బహుమతి, ఆర్చరీ విభాగంలో భద్రాచలంకు చెందిన జెమునా రాణి ప్రథమ బహుమతి, భద్రాచలంకు చెందిన ఎం. లక్ష్మీ ద్వితీయ బహుమతి, ఉట్నూరుకు చెందిన అఖిల తృతీయ బహుమతి, 600 మీటర్ల విభాగంలో భద్రాచలంకు చెందిన ఎం. జేష్ణవి ప్రథమ బహుమతి, జోన్ 4 కు చెందిన శ్రీలత తృతీయ బహుమతి, ఆషీఫాబాద్ జోన్ 4 కు చెందిన ఎస్. శిరీష తృతీయ బహుమతి, కారమ్స్ విభాగంలో ఏటూర్‌నాగరానికి చెందిన శ్రీ వెన్నెల మరియు ఇందు లకు ప్రథమ బహుమతి, భద్రాచలంకు చెందిన రేష్మిత, కావ్యలకు ద్వితీయ బహుమతి, ఉట్నూరు -1 చెందిన పూజ, శ్రీషా లకు తృతీయ బహుమతి, కారమ్స్ 14 ఇయర్స్ బాలుర విభాగంలో ఉట్నూరు -1 కు చెందిన సీహెచ్. ప్రేమ్ సింగ్, ఆర్. దినేష్‌లకు ప్రథమ బహుమతి, భద్రాచలంకు చెందిన బి. సంతోష్, లిఖిత్ నాయక్‌లకు ద్వితీయ బహుమతి, ఉట్నూరు -2 కి చెందిన కె. వినోద్ కుమార్, పి. సంతోష్‌లకు తృతీయ బహుమతి, 17 ఇయర్స్ ఖో .. ఖో బాలుర విభాగంలో భద్రాచలం పై ఉట్నూరు - 2 గెలుపొందింది. ఈ కార్యక్రమంలో ఏపీఓ వసంతరావు, ఐటీడీఏ సిబ్బంది, వివిధ పాఠశాలల పీడీలు, పీఈటీలు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# కంటి చూపు మెరుగుకు శీతాఫలం

(మొదటి పేజీ తరువాయి..)

గతంలో ఇండ్లలో పండే శీతాఫలం పంట రానురాను అంతరించిపోయాయి. సాధారణంగా ఇండ్ల పరిసరాల నుంచి కొండ ప్రాంతాల్లో, అడవి మార్గాల్లో ప్రస్తుతం శీతాఫలం లభిస్తుంది. ఆగస్టు నుంచి నవంబర్ వరకు ఈ పంట సులువుగా దొరుకుతుంది. మామిడి పండ్లు, ఆపిల్ పండ్ల మాదిరి ప్రతి ఒక్కరూ శీతాఫలాలను కూడా తింటారు. ఈ పండు అవసరమైన పరిమాణంలో తీసుకుంటే ఆరోగ్యానికి మేలు కలుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ప్రధానంగా ఈ పండు వల్ల కంటి చూపును మెరుగు పరుస్తుంది. దీనిలోని పోషకాలు, వివిధ రకాల యాంటీ ఆక్సిడెంట్లు శరీరంపై పనిచేయడమే కాకుండా వీటి వల్ల శరీరంలోని కొన్ని భాగాల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. కెరోటినాయిడ్ యాంటీ ఆక్సిడెంట్ లుటిన్ మాదిరి ఈ పండు వల్ల కండ్లతో చూసే సామర్థ్యాన్ని మరింతగా పెంచుతుంది. శరీరం లోపల ఫ్రీరాడికల్స్ పరిమాణం ఎక్కువగా పెరిగిన సందర్భంలో అవి ఒక్కోసారి దృష్టిని కూడా దెబ్బతీస్తాయి. దీంతో పాటు వయసు పెరగడం, లేదా స్క్రీన్‌పై ఎక్కువ సమయం గడపడం వల్ల దృష్టి కూడా దెబ్బతింటుంది. ఈ పరిస్థితులలో నివారించడానికి లుటిన్ స్థాయిని బట్టి అవసరానికి తగ్గ మోతాదులో ఉపయోగపడుతుంది. అనేక వ్యాధుల నుంచి రక్షించడంతో పాటు శీతాఫలంలో యాంటీ ఆక్సిడెంట్లు చాలా మంచి మొత్తంలో లభిస్తాయి. ఇందులో ఫ్లేవనాయుడ్లు, కెరోటిన్‌నాయిడ్లు, కైరోలాయిక్, యాసిడ్, విటమిన్ సి లభించడంతో పాటు చర్మాన్ని కూడా రక్షిస్తుంది. గుండెను, కండ్లను ఆరోగ్యంగా ఉంచుతూ క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తుంది. శీతాఫలంని మితంగా తినడం వల్ల అధిక రక్తపోటు నుంచి జీర్ణ క్రియ వరకు ఆరోగ్య సమస్యలను అధిగమించవచ్చును. ఈ పండును క్రమంగా కాకుండా అధికంగా తీసుకుంటే ఒక్కోసారి మెదడు, ఆరోగ్యాన్ని దెబ్బతిస్తుంది. అధిక పరిమాణంలో వినియోగించినప్పుడు మాత్రమే ఇలాంటి వ్యాధులు సంక్రమిస్తాయి. అక్టోబర్ నెల రాగానే చాలా మందిలో నోరూరించే శీతాఫలం గుర్తుకువస్తుంది. ఈ కాలంలో ప్రారంభయ్యే అనేక అనారోగ్య సమస్యలు వెంటాడుతుంటాయి.

ముఖ్యంగా కరోనా ఇన్‌ఫెక్షన్ తరువాత పెద్ద సంఖ్యలో ప్రజలు మానసిక ఆరోగ్య సమస్యలు చవిచూశారు. దీని భారిన పడినవరికి వారానికి రెండు, మూడు సార్లు శీతాఫలం తినాలని నిపుణులు అంటున్నారు. ఒక అధ్యాయనం ప్రకారం ఒక కప్పు శీతాఫలం తినటం వల్ల ఒక వ్యక్తిలో 24 శాతం 160గ్రాముల విటమిన్ బి6 లభిస్తుంది. ఇది మానసిక స్థితిని కూడా అదుపులో ఉంచడంతో పాటు శీతాఫలం వాడే వినియోగాన్ని పోటాషియం పుష్కలంగా ఉంటుందని కూడా నిపుణులు పేర్కొంటున్నారు. రోజువారీ శీతాఫలం అవసరాల్లో 10 శాతం పోటాషియం, 6 శాతం మెగ్నిషియాన్ని అందిస్తుంది. పరిశోధలన ప్రకారం ఒక వ్యక్తికి ప్రతిరోజు 4,700 మి.గ్రాముల పోటాషియం అవసరం పడుతుంది. కాని పోటాషియం అవసరాలను తీర్చడానికి శీతాఫలం తినడమే మంచిదంటున్నారు.

అంగట్లో సరుకులాగా దొరుకుతుందనుకున్న ప్రస్తుత సీజన్‌లో డజను ఒక్కంటికి రూ.500 ధర పలుకుతుంది. ఈ పండును సామాన్య ప్రజలు కొనుగోలు చేయటానికి పెరిగిన ధరల వలన ఇబ్బంది పడుతున్నారు. శీతాఫలాన్ని రోజుకు ఒకటి బదులు వారినికి రెండు నుంచి మూడు పండ్లు తింటే మంచి ఫలితం ఉంటుంది. శీతాఫలాన్ని తినే వినియోగంలోకి పరిశీలిస్తే పైభాగాన్ని తొలగించి, గింజలను తీసివేసిన తరువాత మాత్రమే భుజించాల్సి ఉంది. ఈ క్రమంలో విత్తనాలను, తొక్కను పూర్తిగా నివారించి తినకపోతే ఆరోగ్యానికి హానికరంగా ఉంటుందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

## మృతురాలి కుటుంబాన్ని బియ్యం అందజేత

*దుగ్గొండి, అక్టోబర్ 20, ప్రభాతవార్త*



మండలంలోని చాపలబండ గ్రామానికి చెందిన రాగం రాజమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి గురువారం ఆపద్భాందవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులను అందజేశారు. సొసైటి చైర్మన్ కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఆరె రాజు, ఖమ్మంలో ఎక్సైజ్ సిఐగా విధులు నిర్వహిస్తున్న రాజు, ఒక్కొక్కరు రూపాయలు రెండు వేల చొప్పున కన్నెబోయిన స్వామి రూ.500 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సొసైటి చైర్మన్ గుడిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం చాలా గొప్పమనసన్నారు. ఆపద్భాందవుల ఫౌండేషన్ నిరుపేదలకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు మందపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్ణకంటి రాంమూర్తి, కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి దేవాలయ మాజీ చైర్మన్ మీరటి లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డీటీఎఫ్ నూతన మండల కమిటీ ఎన్నిక





*నెక్కొండ, అక్టోబర్ 20, ప్రభాతవార్త*

డెమొక్రటిక్ టీచర్స్ ఫెడ రేషన్ (డీటీఎఫ్) నూతన మండల కమిటీని అద్యక్షు లుగా బీ.బా లాజీ, ఉపాధ్య క్షులుగా జీ.స్వామి, ఏ, రేణుక, ప్రధాన కార్య దర్శిగా శ్యాంసుందర్, కార్య దర్శులుగా పి.యాదగిరి, జే.రాజు, జిల్లా కౌన్సిలర్ బి.జాన్‌నాయక్, ఆడిట్ కమిటీ కన్వీనర్ జి.కుమారస్వామి, సభ్యులు బి.రాజు, డీ.సునిత, ఎంపిపిఎస్ నెక్కొండ పాఠశాలలో నూతన మండల కమిటీ ఎన్నికైన సందర్భంగా డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బి.జాన్‌నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వవలసిన, పెండింగ్లో ఉన్న మూడు డీఏలను వెంటనే మంజూరు చేయాలని, టీచర్లకు ప్రమోషన్లను బదిలీలను ప్రభుత్వం వెంటనే చేపట్టాలని, పాఠశాలలో స్కావెంజర్ల నియామాకాన్ని చేపట్టాలన్ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## విధ్యార్థినిలు, విధ్యార్థులు ఉత్సహంగా పాల్గోనండి



*వరంగల్ క్రైమ్ 20అక్టోబర్ ప్రభాతవార్త:*

పోలీస్ ఫ్లాగ్ డే పురస్కరించుకొని రాష్ట్ర స్థాయిలో పోలీసులు నిర్వహించే వ్యాసరచన పోటీల్లో యువతతో పాటు బాలబాలికలు ఉత్సహంతో పాల్గొనాలని వరంగల్ పోలీస్ కమిషనర్ డా.తరుణ జోషి పిలుపునిచ్చారు. ఈ నెల 21నుండి 31వరకు పోలీసు అమరవీరులను స్మరిస్తూ నిర్వహించబడే పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమాల్లో వ్యాసరచన పోటీలను ఏర్పాటు చేయడం జరిగింది. రెండు విభాగాల్లో నిర్వహించబడే ఈ వ్యాసరచన పోటీల్లో మొదటి విభాగంలో ఐదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ చదివే విధ్యార్థులు రోడ్డు ప్రమాదాల నివారణలో పౌరుల పాత్ర అనే అంశంపై రెండో విభాగాంలో డిగ్రీ ఆపై చదువులు చదివే యువతి, యువకులు సైబర్ నేరాలను నిరోధించడంతో పౌరులు పోలీసుల పాత్ర అనే అంశంపై బాలబాలికలు, యువతి, యువకులు తెలుగు, ఇంగ్లీష్ ఉర్ధూ భాషాల్లో వ్యాసాన్ని ఈ నెల 24వ తేదిలోపు అన్ లైన్ లో సమర్పించాల్సి వుటుంది. ఈ పోటీల్లో మూడు బాషల్లో ఉత్తమంగా నిలిచిన మొదటి మూడు వ్యాసాలకు రెండు విభాగాల్లో వారికి పోలీస్ కమిషనరేట్ కమిషనర్ చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేయబడుతుంది. కమీషనరేట్ పరిధిల్లో ఎంపికైన ఉత్తమ వ్యాసాలను రాష్ట్ర స్థాయిపోటీలకు ఎంపిక చేయబడుతుందని కమిషనర్ తెలియజేశారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

*నర్సంపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త*

మండలంలోని ఆకులతండా గ్రామంలో భూక్య లక్ష్మణ్ ఇంటి వద్ద డబ్బులు పెట్టి మూడు ముక్కల పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు రైడ్ చేయగా పేకాట ఆడుతున్న ఎనిమిది మంది పారిపోవుటకు ప్రయత్నం చేయగా అందులో నుండి ఐదుగురిని పట్టుకొని వారి వద్ద నుండి 4040, రూపాయలు 7 మొబైల్ ఫోన్లు పేక ముక్కలు స్వాధీనం చేసుకొని ఐదుగురి వ్యక్తులు మొత్తం ఎనిమిది మందిపై కేసు నమోదు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు.

## ఫైలేరియా నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

*దంతాలపల్లి, అక్టోబర్ 20, ప్రభాతవార్త*

సమాజంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటిస్తూ ఫైలేరియా నివారణకు కృషి చేయాలని మండల వైద్యాధికారి వేద కిరణ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రంలో ఫైలేరియా నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బోదకాలు రోగులకు మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్యారోగ్య సిబ్బంది ఇప్పటికే గ్రామాలలో బోదకాల బాధితులకు మందుల పంపిణీ చేయడం జరుగుతుందని అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఫ్రైడే డ్రైడే కార్యక్రమం కూడా చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది బాలాజి నాయక్, సత్యనారాయణ, చలపతి, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.




## ఇంటి నుండి బయటకు వెళ్లిన మహిళ బావిలో శవమై కనిపించింది

*నడకూడ,ప్రభాతవార్త:*

నడికూడ మండలం వెంటకటేశ్వర్లపల్లి గ్రామంలో నరహరిశెట్టి రాజేశ్వరి వయస్సు 61 అనే మహిళా ఇంట్లో నుండి బయటకు వెళ్ళి వ్యవసాయ భావిలో శవమై కనిపించింది.మృతురాలి భర్త సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయి రాజయ్య వివరాల ప్రకారం గత 6 సంవత్సరాల క్రితం తన భార్యకు పక్షవాతం వచ్చి బీపి షుగర్ థైరాయిడ్ లతో భాదపడుతున్నది.మతి స్థిమితం సరిగా లేనందున మెదడుకు సంబందించిన మందులు కూడా వాడుతున్నది.తను రిటైర్డ్ అయిన తర్వాత గత 3 సంవత్సరాల నుండి స్వంత గ్రామం వెంకటేశ్వర్లపల్లి గ్రామంలోనే నివాసం ఉంటున్నారు.20 వ తేదీనా ఉదయం బయటకు వెళ్లిన తన భార్య ఇంటికి రాకపోయే సరికి వెతకగా ఊరి పక్కనే ఉన్న ఒకరి వ్యవసాయ భావిలో శవమై కనిపించింది.తన భార్యకు మతిస్తిమితం సరిగా లేనందున భావిలో పడి చనిపోయిందని ఎవరిపై అనుమానం లేదని తదుపరి చర్యల కోసం పోలీసుకు పిర్యాదు చేసినట్టు తెలిపారు.

## బోదకాలు నిర్మూలనకు ఉచిత మాత్రలు పంపిణి

*మామునూర్, అక్టోబర్ 20, ప్రభాతవార్త :*



వరంగల్ కార్పోరేషన్ లోని 43డివిజన్ మామునుర్ గ్రామంలో జాతీయ ఫైలేరియా వ్యాధి నిర్మూలన రోజున ఉచిత మాత్రల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ ఈదురు అరుణ విక్టర్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫైలేరియా బోదకాలు వ్యాదులు రాకుండా ఉండుటకు ఉచిత మాత్రలు పంపిణి చేయడం వలన ప్రతి ఒక్కరు వేసుకోవాలి వ్యాధి నిర్మూలనకు సహకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్ పి.ఓ మధుసుదన్ సింగ్, ఎండి ఖాసిం హెచ్.ఎస్ సదానందం, డివిజన్ అధ్యక్షులు అక్కపెల్లి స్పందన్ గౌడ్, జనరల్ సెక్రెటరీ నోముల హనుమాన్ రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు కావటి సారయ్య, కార్యదర్శి కర్ణాటక స్వామి, ఎస్సీ సెల్ కార్యదర్శి ఎర్ర అనిల్, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గోన్నారు.

## ఆస్తికోసం స్వంత తమ్మున్నే హతమార్చిన అన్న

### -అత్యంత చాకచక్యంతో హత్యకేసును చేధించిన సంగెం, పర్వతగిరి పోలీసులు

*సంగెం, అక్టోబర్ 20, ప్రభాతవార్త*

గత నెల సెప్టెంబర్ 26న సంగెం మండల రామచంద్రాపురం గ్రామానికి చెందిన మార బోయిన బాలరాజు తమ ఇంటినుంచి బయటకు వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. దీంతో అతని తల్లి రెండు రోజులు ఎక్కడా వెతికినా జాడ తెలియలేదు. దీనిపై 28న తమ కుమారుడు కనిపించడం లేదని సంగెం పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులకు రాయపర్తి మండలం రిజర్వాయర్‌లో ఒక వ్యక్తి శవమై కన్పించిండనే సమాచారం అందుకున్న సంగెం పీఎస్ ఎస్సై దేవేందర్ తన సిబ్బందితో వెళ్లి చూడగా మారబోయిన బాలరాజు శవంగా గుర్తించారు. ఈ ఘటనపై సంగెం ఎస్సై పెండ్యాల దేవేందర్ పర్వతగిరి సర్కిల్ సీఐ అనుముల శ్రీనివాస్ నేతృత్వంలో ఈ కేసును అత్యంత చాక చక్యంతో తమకున్న నైపుణ్యంతో ధర్యాప్తు చేపట్టారు. దీంతో మృతుడు ఇంటి నుంచి వెళ్లి ముందు ఎవరెవరితో ఫోన్‌లో మాట్లాడినాడు అనేది గుర్తించిన పోలీసులు



మృతుడి అన్నను మారబోయిన కుమారస్వామిని (55) తిన్నగా అదుపులోకి తీసుకుని తమకున్న నైపుణ్యతతో విచారణ చేపట్టారు. అపుడు పోలీసులు ఖంగుతినే హత్య సంఘటనను బయట పెట్టాడు. ఈ హత్యలో పాల్గొన్న హంతకులు జఫర్‌గడ్ మండల తుమ్మలపల్లి గ్రామానికి చెందిన నక్క సుధాకర్ (31) సంగెం మండలం గవిచర్ల గ్రామానికి చెందిన బోళ్ల రాజు (40)లను అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి ఒక కర్ర రెండు మోటార్ సైకిళ్లు, మూడు సెల్‌ఫోన్లు, మృతుడు వాడిన మోటార్ సైకిల్‌ను బావి నుంచి తీసి స్వాధీన పర్చుకున్నారు. ఈ హత్య ఘటనపై వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ వెంకటలక్ష్మి విలేకర్ల సమావేశంలో తెలిపిన హత్య సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ హత్య కేసులో ఏ1గా పట్టుబడ్డ మృతుడి అన్న మారబోయిన కుమారస్వామి, తమ్ముడికి చెందిన భూమిని తన సొంతం చేసుకోవడానికి తమ్ముడిని చంపాలనే ధృఢ నిశ్చయానికి వచ్చిన అన్న పథకం ప్రకారం నక్క సుధాకర్ తన బావ మరిదితో కలిసి వీరు, ఒక గ్యాంగ్ ఏర్పరుచుకున్నారు. ఇందులో ఒకడైన నక్క సుధాకర్ మృతుడు మారబోయిన బాలరాజును గవిచర్ల గ్రామంలో మద్యం బాగా త్రాగించిన అనంతరం గ్రామం వెలుపల ఒక కల్వర్టు వద్దకు తీసుకెళ్లి కూర్చోబెట్టాడు. తరువాత సుధాకర్ మృతుడి అన్న కుమారస్వామికి ఫోన్ చేయగా దీంతో అతని బావమరిది బోళ్ల రాజుతో కలిసి బైక్‌మీద వచ్చారు. అప్పటికే పీకలదాకా త్రాగి ఉన్న తమ్ముడు బాలరాజును కర్రతో కొట్టి అతి దారుణంగా తువ్వాలతో మెడకు ఉరిబిగించి చంపారని అనంతరం శవాన్ని మోటర్ సైకిల్‌పై తీసుకెళ్లి ఎస్ఆర్ఎస్పీ మెయిన్ కెనాల్‌లో పడేసారు. మృుడుతు వాడిన మోటార్ సైకిల్‌ను బావిలో పడవేసి అక్కడి నుంచి వెళ్లిపోయారని డీసీపీ తెలిపారు. ఈ కేసును అత్యంత చాలెంజ్‌గా తీసుకున్న సీఐ అనుముల శ్రీనివాస్ ఎస్సై పెండ్యాల దేవేందర్‌ను ఇరు పోలీస్టేషన్ల సిబ్బందిని అభినందిస్తూ వారికి డీసీపీ వెంకటలక్ష్మీ రివార్డు ప్రకటించారు.

## తొలిమెట్టు విద్యార్థి భవిష్యత్తుకు బంగారు మెట్టు

*నెక్కొండ, అక్టోబర్ 20, ప్రభాతవార్త*

తొలిమెట్టు విద్యార్థి భవిష్యత్తుకు బంగారు మెట్టు అని అకాడమిక్ మానిటరింగ్ అధికారి సారయ్య అన్నారు. మండల ఎన్ఎల్ఎన్ మోడల్ ఆఫీసర్ సుజన్‌తేజ మండలంలోని ప్రాథమిక పాఠశాల పెద్దకోర్పోల్, మడిపల్లి, గుండ్రపల్లి, కస్నతండా వివిధ పాఠశాలలను సందర్శించి తొలిమెట్టు అభివృద్ధి కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రతి ఉపాధ్యాయుడు లెసన్ ప్లాన్ ఆధారంగా తగిన సోపానాలను ఉపయోగిస్తూ విద్యార్థులకు భోధించాలని ప్రతి విద్యార్థి చతుర్విధ ప్రక్రియలు, తరగతి గది సామార్థ్యాలు పొందే విధంగా ఉపాధ్యాయుడు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్పిలు దేవేందర్, సుమలత, లావణ్య పాల్గొన్నారు.

## ఉరివేసుకొని మహిళ మృతి

*రాయపర్తి, అక్టోబర్ 20, ప్రభాతవార్త*

ఉరివేసుకొని వివాహిత మహిళ మృతిచెందిన సంఘటన మండలంలోని పెరికేడు గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. ఎస్ఐ బదారు రాజు తెలిపిన వివరాల ప్రకారం పెరికేడు గ్రామానికి చెందిన తీగల భవాని(24) గత కొంత కాలంగా భవాని మానసిక సి థి, ఆరోగ్య పరిస్థితి బాగాలేకపోవడంతో ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో తనకున్న రేకుల షెడ్‌లో ఉరివేసుకొని మృతిచెందినట్లు మృతురాలి తల్లి ఆకారపు చంద్రమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.




# పోలీసుల శాంతి ర్యాలీ



నర్సంపేట, ప్రభాతవార్త

పోలీసు అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం పట్టణంలో పోలీసులు కొవ్వత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. స్థానిక పోలీస్టేషన్ నుండి ప్రారంభమైన ర్యాలీ అమరవీరుల స్థూపం వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో స్థానిక ఎసిపి కే.సంపత్‌రావు, సిఐ పులి రమేష్‌గౌడ్, ఎస్ఐలు బొజ్జ రవీందర్, సురేష్, శ్రీలక్ష్మి, సబ్‌డివిజన్ ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ ప్రజల ప్రాణ రక్షణ కోసం పోలీసులు తమ ప్రానాలను సైతం లెక్కచేయకుండా విదులు నిర్వహిస్తున్నారని పోలీసులకు ప్రజలు సహకరించాల్సిన అవసరం ఉందన్నారు.

# బీఆర్ఎస్ నేతల పరామర్శ

పరకాల, అక్టోబర్ 19, ప్రభాతవార్త



పరకాల పట్టణంలోని 12వ వార్డులో అటో డ్రైవర్ జూపాక మోజెస్ బుదవారం అకాల మరణం చెందగా, గురువారం జూపాక మోజేస్ ప్రార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పరకాట పట్టణ అద్యక్షులు డాక్టర్ మడికొండ శ్రీను, స్థానిక కౌన్సిలర్ బండి రాణి- సదానందంగౌడ్, దామరంచపల్లి సర్పంచ్ జూపాక నీల- నీలంబ్రం, ఎంపీటీసీ బొట్ల కవిత- రవిసామ్రాట్, ధర్మారం మాజీ సర్పంచ్ ఈసంపల్లి బుచ్చయ్య, నాయకులు బొచ్చు భాస్కర్, పసుల తిరుపతి, జూపాక దాసు, జూపాక బాబూరావు, చిలుక వంశీ, ఎండి.రహీమ్, జూపాక మొగిళి, దుప్పటి మహేందర్, పాల్గొన్నారు.

# గీతాకార్మికుడికి చెక్కు అందజేత



దుగ్గొండి, అక్టోబర్ 20, ప్రభాతవార్త

మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన కక్కెర్ల రవిగౌడ్ ఇటీవల ప్రమాధవశాత్తు తాడిచెట్టుపై నుండి జారి గాయాలపాలయ్యాడు. గురువారం చికిత్స నిమిత్తం గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ ఆధ్వర్యంలో బాదిత కుటుంబానికి బీసీ వెల్ఫేర్ మండల అధికారి అందె రవి, మోకు ఆధ్వర్యంలో రూపాయలు 15వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్, జిల్లా అధ్యక్షులు గంప రాజేశ్వర్, నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు తడుక కొమురయ్య, సర్పంచ్ చుక్క రమేష్, కక్కెర్ల రాజు, పొగాకు రమేష్, మాధవులు, నారాయణ, రాజ్‌కుమార్, నవీన్, గంగ రాజు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాలక్ష్మి చెక్కుల పంపిణి



రాయపర్తి, అక్టోబర్ 20, ప్రభాతవార్త

మండలంలో ఇటీవల వివాహాలైన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను గురువారం మండల పరిషత్ కార్యాలయంలోసర్పంచ్ లేతాకుల సుమతియాదవరెడ్డితో కలిసి ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్ పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షుడు రెంటాల గోవర్ధన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు కుందూరు యాదగిరిరెడ్డి, తక్కలపల్లి రవీందర్‌రావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎండి.నయీమ్, మైలారం ఎంపిటిసి గాడిపెల్లి వెంకన్న, దుబ్బతండా గ్రామ సర్పంచ్ దేదావత్ కమల వెంకన్న పాల్గొన్నారు.

# అవినీతి అక్రమాలపై వెంటనే విచారణ జరిపించాలి



రాయపర్తి, అక్టోబర్ 20, ప్రభాతవార్త

వర్దన్నపేట మున్సిపాలిటిలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై వెంటనే విచారణ జరిపించాలని బిజెపి పార్టీ జిల్లా అద్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ డిమాండ్ చేశారు. గురువారం వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై ధర్నా చేసి బిజెపి శ్రేణులతో భారీగా ట్రాఫిక్ స్థంబించింది. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వర్దన్నపేట మున్సిపాలిటిలో జరుగుతున్న అవితి అక్రమాలపై వెంటనే విచారణ చేపట్టాలని అవినీతి కమీషనర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలంటూ బిజెపి జిల్లా అద్యక్షుడు కొండేటి శ్రీధర్ ఆధ్వర్యంలో వరంగల్, ఖమ్మం జాతీయ రహదారిపై ధర్నా కార్యక్రమం చేపట్టారు. జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ వర్దన్నపేట మున్సిపాటీలో అవినీతికి అధికార పార్టీ కౌన్సిలర్లు చేస్తున్న ఆరోపణలే నిజంలా కలిపిస్తున్నా ప్రభుత్వం మాత్రం వీటిని పట్టించుకోకుండా విచారణకు ఆదేశించకపోతే మేమే స్వయంగా హైకోర్టుకు వెళ్లి పీటీషన్ వేసి విచారణ చేపట్టే విధంగా చర్యలు చేపడుతామని , ప్రజలకు జరుగుతున్న అన్యాయానికి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు నల్లబెల్లి సుదర్శన్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంజా వెంకటేశ్వర్లు, బన్న ప్రభాకర్, రాష్ట్ర నాయకులు చీటూరి అశోక్,స్థానిక కౌన్సిలర్ అనిత, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జడ సతీష్, బిజెపి జిల్లా నాయకులు కుందూరు మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

రాయపర్తి, అక్టోబర్ 20, ప్రభాతవార్త



మండలంలోని బురహాన్‌పల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన సట్ల ప్రమీల కుటుంబ సభ్యులను గురువారం కౌండిన్య సభ్యులు పరామర్శించి 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌడిన్య యూత్ అధ్యక్షుడు బండ్లగూడు బాలరాజు, బాలగాని రవి, కప్పల అశోక్, కౌండిన్య యూత్ సోషల్ మీడియా బాలగాని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఐక్యతతోనే సమస్యలు పరిష్కారం

## జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి



పరకాల, అక్టోబర్ 20, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న టియూడబ్ల్యూజే(ఐజేయూ) ఆధ్వర్యంలో ఐక్యంగా ముందడుగు వేసినప్పుడే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అవుతాయని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్(ఐజెయూ) జిల్లా అద్యక్షుడు గడ్డం రాజిరెడ్డి అన్నారు. గురువారం పరకాట పట్టణంలోని లలితా కన్వేన్షన్ హాల్‌లో డివిజన్ స్థాయి జర్నలిస్టల సమావేశం అంకేశ్వరపు ఐలయ్య అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఆయన జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడుతూ గత ఎనిమిదేళ్లుగా అనేక ఒడుదుడుకులు ఎదుర్కొన్నా యూనియన్ సభ్యుల సహకారంతో వాటన్నింటిని ఎదుర్కొనిందని అన్నారు. ఈ క్రమంలో అనేక యూనియన్లు ఏర్పడ్డాయని అయితే అవేవీ కూడా జర్నలిస్టుల సమస్యలకు సంబంధించి పోరాడిన దాఖలాల్లేవన్నారు. ఈ నేపథ్యంలో టియూడబ్ల్యూజే(ఐజేయూ)లో కొనసాగుతూ ఇతర యూనియన్ల వైపు వెళ్లిన వారంతా కూడా అక్కడ నాయకుల స్వార్థ్య విధానాలను గుర్తించి తిరిగి టియూడబ్ల్యూజేలోకొనసాగడానికిఆసక్తి చూపారన్నారు. యూనియన్‌కు అండగా నిలవడంలోనూ, జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడం కోసం చేపట్టిన ఉద్యమాల్లోనూరాష్ట్రంలోనిఅన్ని జిల్లాలకు సంబంధించిన టియూడబ్ల్యూజె సభ్యులు, నాయకులు, యూనియన్‌కు ఇచ్చిన సమకారం అద్భుతమన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో యూనియన్ చూపిన చొరవ కారణంగానే అందరికి అక్రిడేషన్లు, హెల్త్‌కార్డులు లభించాయని చెప్పారు. అలాగే గృహ నిర్మాణంలోనూ రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి జర్నిలిస్టులకు గృహ నిర్మాణం చేపట్టేలా కృసి చేస్తున్నామన్నారు. జర్నలిస్టులకు గృహ నిర్మాణం చేపట్టేలా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యులు గాడిపెల్లి మదు, జిల్లా ఉపాధ్యక్షుడు సోమ ఇడి అంజన్‌రావు, సిరిపురం తిరుపతిరెడ్డి, కంకణాల సంతోష్ బొచ్చు పురుషోత్తం, అల్లే రామారావు, గడ్డం బాలరాజు, సీనియర్ జర్నలిస్టులు రెపాల నర్సింహారాములు, నేరేల్ల పరుశురామ్, చొల్లేటి సునేందర్, బోజ శ్రీనివాస్‌రెడ్డి, రమేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టల సమస్యలపై పోరాటం చేస్తాం

## జిల్లా ఉపాధ్యక్షుడు సొమిడి అంజన్‌రావు



పరకాల, అక్టోబర్ 19, ప్రభాతవార్త

జర్నలిస్టుల సమస్యలపై టీయూడబ్ల్యూజేఐజేయు ఆధ్వర్యంలో రాజీలేని పోరాటం చేస్తామని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సొమిడి అంజన్‌రావు అన్నారు. గురువారం పరకాల పట్టణంలోని లలితా కన్వేన ్షన్ హాల్‌లో నిర్వహించిన టీయూడబ్ల్యూజే(ఐజెయూ) డివిజన్ స్థాయి జర్నలిస్టల సమావేశానికి ఆయన హాజరై ప్రసంగించారు. టీయూడబ్ల్యూజేతోనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. పాలకులు జర్నలిస్టుల సంక్షేమం పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. ఐక్యంగా ఉండి హక్కుల సాదనకై పోరాడాలని పిలుపునిచ్చారు. మేనిఫెస్టోలో జర్నలిస్టుల కోసం ఇచ్చిన హామీలు ఇప్పటి వరకు నెరవేర్చక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. జర్నలిస్టులు ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెడుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి తెలిపినప్పటికి ఏ ఒక్క పథకం కూడా కార ్యరూపందాల్చడం లేదని వాపోయారు. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి కేసిఆర్ హామి ఇచ్చిన విధంగా జర్నలిస్టు సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించడంతో పాటు, జర్నలిస్టులకు జర్నలిస్ట్ బందు ఇవ్వాలని కోరారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం అనేక నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళిక



సిద్దం చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించుకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వల్లాల రమణ, జర్నలిస్ట్ యూనియన్ నేతలు, పరకాల డివిజన్ జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభకు వచ్చిన అతిథులకు పరకాల ప్రెస్ క్లబ్ తరుపు ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.

# నాయిని సమక్షంలో కాంగ్రెస్‌లోకి పలువురి చేరిక



**హన్మకొండ కలెక్టరేట్, అక్టోబర్ 20, ప్రభాతవార్త**

నాయిని రాజేందర్‌రెడ్డి సమమోంలో కాంగ్రెస్ పార్టీలో పలువురు యూత్ నాయకులు మన్మకొండలో ఆయన స్వగృహంలో ఇనుముల రవీందర్ ఆధ్వర్యంలో చేరారు. వివిధ డివిజన్‌ల నుండి హన్మకొండ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి సమక్షంలో సుమారు 22 మంది యూత్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెరాస, బిజెపి పార్టీలు ప్రజా సేవలో పూర్తిగా విఫలం అయ్యారన్నారు. రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్ర చరిత్రలో నిలుస్తుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పని తీరును ప్రజలు చూస్తున్నారని తప్పకుండా ప్రజలు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొని వస్తారన్నారు. గ్రేటర్ వరంగల్ మైనార్టీ చైర్మన్ మెర్జా అజిజుల్లాబేగ్, టీపీసీసీ సోషల్ మీడియా కార్యదర్శి ఎండి. ముస్తాక్, నేహాల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాయిని ఉపేందర్‌రెడ్డి, ఎనిమిదో డివిజన్ అధ్యక్షులు మనోహర్, నాల్గో డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోట పవన్ పాల్గొన్నారు.

# డిగ్రీ సప్లమెంటరీ, రీవాల్యుయేషన్ ఫలితాలు వెంటనే విడుదల చేయాలి



**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 20, ప్రభాతవార్త:**

కాకతీయ యూనివర్శిటీ ఎగ్జామ్ బ్రాంచ్ వద్ద పీడీఎస్‌యు ఆధ్వర్యంలో డిగ్రీ సప్లమెంటరీ అలాగే రీవాల్యుయేషన్ ఫలితాలను వెంటనే విడుదల చేయాలని పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ మధుకర్‌కు వినతిపత్రం అందచేశారు. డిగ్రీ మూడు, ఐదు, ఆరవ సెమిస్టర్ రీవాల్యుయేషన్ పరీక్షా ఫలితాలు అలాగే రెండు, నాల్గవ సెమిస్టర్ సప్లమెంటరీ పరీక్ష ఫలితాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పరీక్షా ఫలితాలు విడుదల చేయడంలో ఆలస్యం కావడంవలన ఉన్నత చదువుల అర్హత కోసం రాసిన సిపిగెట్, ఐసెట్, ఎడ్‌సెట్ మొదటి విడత సీట్లలో వీరు అర్హత సాధించలేకపోయారని, రెండవ విడత కౌన్సిలింగ్‌లోనైనా వారుసీట్లు పొందేలా పరీక్ష ఫలితాలను వెంటనే విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో పీడీఎస్‌యు నాయకులు కె.శ్రావణ్, వంశీ, మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో ప్రేరణ, ఆలోచన కల్పించాలి




**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు20, ప్రభాతవార్త:**

వర్ధమాన దర్శకుడు తరుణ్‌భాస్కర్ మాతృమూర్తి దాస్యం గీతాభాస్కర్ వీసీ ఆచార్య టి.రమేష్‌ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఇరువురు వివిధ సాంఘిక, సామాజిక సినిమా విషయాలపై చర్చించారు. రాబోవు రోజులలో విశ్వవిద్యాలయంలోని విద్యార్థినిలకోసం ఏర్పాటు చేసే సమావేశంలో పాల్గొని కాకతీయ విశ్వవిద్యాలయ విద్యార్థిని విద్యార్థులలో ప్రేరణ, ఆలోచన కల్పించాలని వీసీ కోరారు. కళలకు కాణాచి వరంగల్ అని, ఈ ప్రాంత కళలను ప్రోత్సహించే విధంగా వారికి ఉపాధి అవకాశాలు పొందే విధంగా నైపుణ్యాలు పెంచి వారి శక్తిసామర్థ్యాలు, సానుకూల ధృక్పథం, మంచి వ్యక్తిత్వం కలిగిన విద్యార్థులుగా తీర్చిదిద్దేందుకు దూరవిద్య కేంద్రం ద్వారా సర్టిఫికెట్, డిప్లమో కోర్సులను ప్రారంభించడానికి సహకారం అందిస్తామని, విద్యార్థినిలలో ఉన్న మానసిక ఒత్తిడి తగ్గించి సృజనాత్మకతను పెంచే దిశలో కలిసి రావడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆమె తెలిపారు. ఈ మధ్యకాలంలో ఆమె నటించిన సినిమాల(ఫిదా) మొదలగు వాటిని వీసీ గుర్తుచేసి ఆమె నటనను, తెలంగాణ పద్ధతులను, యాసను అభినందించారు. ముందు తరాలకు స్ఫూర్తి కలిగించే విధంగా సినిమాలలో పాత్రలు ఆయన వేయాలని కోరారు. అనంతరం వీసీ శాలువా, జ్ఞాపికతో సన్మానించారు.

# కూనూరు పాఠశాలకు స్పోర్ట్స్ పరికరాలు అందచేత

**జఫర్‌గడ్,అక్టోబరు 20, ప్రభాతవార్త:**




పాఠశాల విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు ఆటలు ఎంతగానో ఉపయోగపడుతాయని గుర్తించి పాఠశాలకు బాల్‌బ్యాడ్మింటన్ ఆటకు సంబంధించిన పది బ్యాట్లు, బాల్ బ్యాడ్మింటన్ కిట్‌ను కూనూరు జిల్లా పరిషత్ పాఠశాలకు పూర్వ విద్యార్థి, ఎన్నారై ముచ్చ శ్యాంసుందర్‌రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్వేజ్, పీఈటీ యాదగిరి సోదరుడు భాస్కర్‌రెడ్డి ద్వారా అందచేశారు. పాఠశాల నుంచి బాల్‌బ్యాడ్మింటన్ క్రీడలో జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో సాధించిన ఘనతను చూసి వీటిని అందచేసినట్లు తెలిపారు. చదువుతోపాటు ఆటల్లోను విద్యార్థులు మంచి ప్రతిభ కనబరచాలని ఆకాంక్షను తెలిపారు. ఉపాధ్యాయులు వెకంటేశ్వర్లు, రమేష్‌బాబు, చంద్రమోహన్, రవి, గిరిజ, ప్రభాకర్, స్వరూపరాణి, రాజేందర్, అనిల్, వేణుగోపాల్, విజయశ్రీ సిరాజుద్దీన్, కరుణశ్రీ, శంకర్, ఉమా, శ్రీనివాస్, సంఘసేవకులు రాజిరెడ్డి పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ రేవతి దంపతులు అన్నారు. గురువారం తమ పిల్లలు దాస్యం కృషిక భాస్కర్- కృష్ణవ్ భాస్కర్ల ఐదో జన్మదినం సందర్భంగా రాజ్యసభ సభ్యులు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వ్యవవస్థాపకులు జోగినపల్లి సంతోష్‌కుమార్ స్ఫూర్తితో క్యాంపు కార్యాలయంలో పర్యావరణ పరిరక్షణకు మేము సైతం అంటూ పారిజాతం మొక్క నూరు వరాల మొక్కలు నాటారు.




# ముగిసిన జర్నలిస్ట్ మధు అంత్యక్రియలు

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**



హనుమకొండ జిల్లా, కాజిపేట ఏబీఎస్ ఆంధ్రజ్యోతి రిపోస్టర్ చిర్రా మదుగౌడ్ అంత్యక్రియలు అశృనయనాల మధ్య ముగిశాయి. ఆయన స్వగ్రామం మడికొండ స్మశానవాటికలో అంత్యక్రియలు జరిగాయి. ఈ కార్యక్రమానికి జర్నలిస్టులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. టీయూడబ్ల్యూజే 143 రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీఆర్ లెనిన్, ప్రైస్ క్లబ్ కార్యదర్శి పెరుమాండ్ల వెంకటేశ్వర్లు గౌడ్ ఆంధ్రజ్యోతి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కక్కెర్ల అనిల్‌కుమార్‌గౌడ్, టీయూడబ్ల్యూజే 143 హన్మకొండ జిల్లా కార్యదర్శి సుభాష్, వీ6 స్టాఫ్ రిపోర్టర్ పోగాకుల అశోక్‌గౌడ్, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి స్టాప్ రిపోర్టర్ దొంతు నవీన్, రాజ్ న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ పబ్బు సతీష్‌గౌడ్, ఐన్యూస్ స్టాప్ రిపోర్టర్ తాళ్లపెల్లి వేణుగౌడ్, ప్రేమ్ 9 స్టాప్ రిపోర్టర్ తిరుపతియాదవ్, వెలుగు స్టాఫ్ రిపోర్టర్ ప్రశాంత్ కమలాపూర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు దేవేందర్‌గౌడ్, ప్రెస్ క్లబ్ మెంబర్ శ్రీకాంత్, కాజీపేట మీడియా పాయింట్ అధ్యక్షకార్యదర్శులు బత్తిని రాజేందర్‌గౌడ్, కటూకూరి రవికుమార్, గౌరవ అధ్యక్షుడు దడిగం రవీందర్, కార్యవర్గ సభ్యులు, జర్నలిస్టులు పాల్గొన్నారు. మధు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం వరంగల్ ప్రెస్‌క్లబ్ తరుపున మదు కుటుంబ సభ్యులకు 25వేల రూపాయలు అందజేశారు. అంతుకు ముందు కాజిపేట చౌరస్తాలో మీడియా పాయింట్ కమిటీ ఆధ్వర్యంలో మదు చిత్రపటానికి పూలమాల వేసి నివాల్లర్పించారు. అటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు చోట్ల జర్నలిస్టులు, మధు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు.

# అనాధ వృద్ధాశ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సు

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

బీమారంలోని లార్డు అనాధ వృద్ధాశ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సును జిల్లా న్యాయసేవాధికార సంస్థ వరంగల్ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి జాబిషెట్టి ఉపేందర్‌రావు, పులివేల్పుల(బీమారం)లోని లార్డు అనాధ వృద్ధాప్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ విజ్ఞాన సదస్సులో న్యాయమూర్తి వృద్ధుల వ్యక్తిగత, ఆరోగ్య న్యాయపరమైన సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.వృద్ధుల సంక్షేమం కొరకు న్యాయసేవ అధికార సంస్థలు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు. వృద్ధుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని నిర్వాహకులు నరేష్‌కు సూచించారు. వృద్ధుల సౌకర్యార్థం ఆశ్రమంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించబోతున్నట్లు వృద్ధులకు హామి ఇచ్చారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ అందించిన దిశా ఫౌండేషన్

**ములుగు, అక్టోబర్ 20,**

ప్రభాతవార్త : మండలంలోని జంగాలపల్లి పాఠశాలలో దిశ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వారిచే విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు ఎస్. వీరెందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాడల్ స్కూల్ జాయింట్ డైరెక్టర్ సరోజిని దేవి, క్వాలిటి కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి, ఎంఈఓ సామల శ్రీనివాస్‌ల చేతుల మీదుగా నోట్ పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కందాల రామయ్య, ఉపాధ్యాయులు ఎస్. రవీందర్, బి. వీరభద్రయ్య, బి. సుధాకర్, ఎండీ. హమీద్, కె. అరుణ్ కుమార్, ఎల్. విజయ, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## పోస్టల్ సిబ్బంది స్వచ్ఛత్ వాక్



నర్సంపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త

పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నుండి అమరవీరుల స్థూపం వరకు స్వచ్ఛత్ వాక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సంపేట మున్సిపల్ చైర్మన్ రజిని కిషన్ హాజరై ప్రారంభించారు. రజినీ కిషన్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని పోస్టల్ సిబ్బంది స్వచ్ఛత్ వాక్ నిర్వహించడం సంతోషకరమని అన్నారు. పోస్టల్ ఇన్స్పెక్టర్ రమేష్ మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు అందరు కృషి చేయాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన అంటువ్యాధులను నిర్మూలించవచ్చునని ప్రజలకు స్వచ్ఛత వాక్ ర్యాలీ ద్వారా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట, చెన్నారావుపేట, గూడూరు సిబ్బంది పాల్గొన్నారు.

## ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాచకొండ రఘు

నర్సంపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాచకొండ రఘును నియమించినట్లు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, ఏఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. గురువారం అందుకు సంబంధించిన నియామకపు పత్రాన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగుల బలహీన వర్గాల ప్రజలను అనాది నుండి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. భవిష్యత్‌లో బీసీలు ఎదగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేముల సాంబయ్యగౌడ్, సర్పంచ్ లావుడ్య తిరుమల్, నెక్కొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మైపాల్‌రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ నాయకులు సాయికుమార్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు జై.లక్ష్మణ్, పాల్గొన్నారు.

## టిపిసిసి సభ్యుల పరామర్శ

నర్సంపేట, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణానికి చెందిన నల్ల వీరప్రసాద్ భార్య కీ.శే.నల్ల వినోద బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందగా టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. మృతి పట్ల సంతాపం తెలియజేసి భర్త నల్ల వీరప్రసాద్‌ని కుమారులు నల్ల వినయ్, నల్ల వివేక్‌తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, నర్సంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఒర్సు తిరుపతి, వేముల సాంబయ్యగౌడ్, ఎలంకటి విజయ్‌కుమార్, మేరుగు సాంబయ్య, ఒర్సు సాంబయ్య, నాడెం నగేష్, ఒర్సు శ్రీనివాస్, కొంకిస మదన్‌గౌడ్ పాల్గొన్నారు.

## కోట డేవిడ్‌కు ఉత్తమ సేవా పురస్కారం

నర్సంపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త

ఎఫ్ఎంఎం సాంఘిక సంస్థ వారి ఆధ్వర్యంలో ఛాయ సోషల్ సర్వీస్ సొసైటి కార్యదర్శి కోట డేవిడ్‌కు ఉత్తమ సమాజ సేవకుడు అవార్డును అందుకున్నారు. మానవ, బాలల అక్రమ రవాణాపై జిల్లా వ్యాప్తంగా అవగామన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్ని, బాల బాలికల్ని చైతన్య వంతులు చేస్తున్నందుకు ఈ అవార్డును నేర పరిశోధన శాఖ ఏసీపీ డేవిడ్ రాజు, వరంగల్ బాలల సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ అనిల్‌చందర్‌రావు, ఎఫ్ఎంఎస్ సాంఘీక సేవా సంస్థ డైరెక్టర్ రెజినీ కోట డేవిడ్‌కు ప్రశంస పత్రాన్ని అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఛాయ సోషల్ సర్వీస్ సొసైటి ద్వారా కోట డేవిడ్ సమాజానికి చేస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డును ప్రధానం చేసినట్లు చెప్పారు. అవార్డు గ్రహిత డేవిడ్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి అవార్డు ప్రధానం చేయడంపై నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో సమాజానికి మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎంఎస్ సంస్థ మేనేజర్ ఎర్ర శ్రీకాంత్, కరుణ, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు పాల్గొన్నారు.

## తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



చెన్నారావుపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త

పాలకవర్గం తొలిమెట్టు కార్యక్రమం విజయవంతం అయ్యేలా చూడాలని ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి కే.ఫ్లోరెన్స్ అన్నారు. ఈ మేరకు మండలంలోని అమృతండా, చంద్రుతండా ప్రాథమిక పాఠశాలలో గురువారం సందర్శించారు. ఆయా పాఠశాలల్లో రికార్డులు రిజిస్టర్లు పరిశీలించారు. విద్యాబోధన ఎలా కొనసాగిస్తున్నారో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల అభ్యాసన సామార్థ్యం పెరిగేలా చూడాలన్నారు. ఇందులో భాగంగానే తొలిమెట్టు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్రతి విద్యార్థి అభ్యాసన ప్రగతి సామార్థ్యాన్ని లెర్నింగ్ ట్రాకర్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. అలాగే ప్రతి నెల మూడో శనివారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కిరణ్‌కుమార్, శౌరీలు, ఉపాధ్యాయులు వెంకన్న, మోహన్‌రావు, రాయపురెడ్డి, విద్యార్థులు బాలు, హేమలత పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన దొంతి



నల్లబెల్లి, అక్టోబర్ 20, ప్రభాతవార్త

మండలంలోని కొండాయిల్‌పల్లి గ్రామానికి చెందిన పెండ్లి ప్రభాకర్ గురువారం అనారోగ్యంతో మృతిచెందడంతో ఆ కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి పరామర్శించారు. ముందుగా ప్రభాకర్ మృతదేహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం శవయాత్రలో ఆయన పాల్గొని ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వీరి వెంట నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఒర్సు తిరుపతి, నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, బ్లాక్‌కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తమ సురేష్, నాయకులు రఘుపతి, బాబ్‌సింగ్, సుధాకర్, రమేష్, రవీందర్, రాంమూర్తి, రాజిరెడ్డి, బత్తిని మల్లయ్య, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



చెన్నారావుపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త

మండలంలోని జల్లి గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త మృతిపట్ల నర్సంపేట మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి గురువారం పరామర్శించారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త వంగపండ్ల కుమారస్వామి ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే విషయం తెలుసుకొని గ్రామానికి చేరుకొని కుమారస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. తనవంతు బాధ్యతగా వారి కుటుంబానికి రూపాయలు ఐదు వేల ఆర్థిక సహాయం అందించారు. అలాగే గ్రామ పార్టీ అధ్యక్షులు బాలునాయక్, బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు అంబాల రవి, గాదె కర్నాకర్‌లు ఒక క్వింటా బియ్యాన్ని అందించారు. పరామర్శించిన వారిలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి సదయ్య, ఉపాధ్యక్షులు రమేష్‌యాదవ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు అమీరుద్దీన్, ఎస్టీ సెల్ అధ్యక్షులు వీరన్ననాయక్, సర్పంచ్ సిద్దెన రమేష్, భద్రునాయక్, తొప్పెట రమేష్, భాస్కర్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంపై పట్టుసాధించాలి



చెన్నారావుపేట, అక్టోబర్ 20, ప్రభాతవార్త

కళాశాల స్థాయిలో విద్యార్థులు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై పట్టుసాధించాలని కళాశాల యాజమాన్యం శంకర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు స్థానిక ముగ్దుంపురంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశించిన విద్యార్థులకు గురువారం ఓరియేంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు సాంకేతిక రంగంలో ఎంతో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయన్నారు. దానికి అనుగుణంగానే తమ యొక్క పరిజ్ఞానాన్ని పెంచుకొని నూతన అంశాలపై దృష్టి పెట్టాలన్నారు. అలాగే చదువులతో పాటు సంస్కృతి క్రీడా రంగంలో రాణించాలన్నారు. కళాశాల ప్రొఫెసర్ ఎం. లోకనాథరావు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ప్లేస్‌మెంట్ అధికారి రమణ, వివిధ విభాగాల అధిపతులు హమీద్‌పాషా, రజినికుమార్, జవహార్, సందాని తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం సహాయం



నల్లబెల్లి, అక్టోబర్ 20, ప్రభాతవార్త

మండల కే ఒరదానికి చెందిన ఆవునూరి ఈశ్వరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో ఆ కుటుంబాన్ని పిఏసిఎస్ డైరెక్టర్ బత్తిని మహేష్ గురువారం పరామర్శించారు. అనంతరం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి. స్థానిక జడ్పిటిసి పెద్ది స్వప్న ఆదేశాల మేరకు 50 కిలోల బియ్యం మృతురాలి కుటుంబానికి అందజేసి ప్రగాఢ సానుభూతిని తెలియజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కోలగిరి రంజిత్, మేకల హరీష్, మాటూరి హరీష్, దినేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీరు లేక విద్యార్థులు విల ...విల

**పప్కాపురం పాఠశాల విద్యార్థుల బాధలు వర్ణనాతీతం**

**వినతులు సమర్పించినా స్పందించని ఎంపీడీఓ, సర్పంచ్**

**కలెక్టర్ స్పందించి సమస్య పరిష్కరించాలి**

**పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ సమ్మక్క**

*ఏటూరు నాగారం,అక్టోబరన 20,ప్రభాతవార్త:*

మండలంలోని కోయగూడ, ఎల్లాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని పప్కాపురం పాఠశాల విద్యార్థులకు తాగునీరు లేక విల విల లాడుతున్న పరిస్థితి నెలకొందని, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ధార సమ్మక్క గురువారం జరిగిన సమావేశంలో తెలిపారు. ఈ పాఠశాలలో సుమారు 50 మంది విద్యార్థులకు విద్యా బోధన జరుగుతుందని, తాగునీటిని విద్యా ర్థులు ఇంటి వద్ద నుంచే తీసుకొచ్చుకుంటున్నారని, పాఠశాల ఆవరణలోని బోరు మరమ్మతుకు గురై సుమారు ఒక సంవత్సరకాలం గడుస్తున్నా పట్టించుకునే నాథులే లేరని ఆవేధన వ్యక్తం చేశారు. పలు మార్లు ఎంపీడీవోకు, స్థానిక సర్పంచ్‌కు వినతులు సమర్పించినా స్పంది ంచకపోవడం దురదృష్టకరమన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం నీటిని కూడా సమీప పొలాల బోర్ల నుంచి వర్కర్లు నీటిని తీసుకొచ్చి వంట చేయడం జరుగుతుందని ఆవేధన వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణలోని బాత్ రూమ్‌లు నీళ్లు లేక అపరిశుభ్రంగా ఉండటంతో విద్యా ర్థులు తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారని, గత సంవత్సరం నుంచి తాగు నీటికి విద్యార్థులు ఇబ్బందులకు గురువుతున్నారని, మిషన్ భగీరథ వాటర్ కూడా రావడం లేదని తెలిపారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులకు ఎన్ని సార్లు ఫోన్ ద్వారా సమాచారం అందించినా స్పందించడం లేదని వాపోయారు. ఇప్పటికైనా ఈ సమస్యపై జిల్లా కలెక్టర్ స్పందించి విద్యార్థుల సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి. సర్వర్, అహ్మద్, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యా కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.





# అందరి అభిమానం చూడగొన్న ప్రసాద్ సేవలు

**-ఉపాధ్యాయుడిగా పనిచేసి ఎందరో విద్యార్థులు ఎదిగెను**

**-ఎల్ఐసీ ఏజెంట్‌గా ఏజెన్సీ ప్రజలకు చేదోడు వాదోడుగా నిలిచెను**

**-ప్రసాద్ అకాల మృతికి దిగ్భ్రాంతి చెందిన ప్రజాప్రతినిధులు**

**-కాటాపురంలో నెలకొన్న విషాదఛాయలు**

**-శోకసంద్రంలో కుటుంబం, బంధువర్గం**

**-జాతరను తలపించిన ప్రసాద్ అంత్యక్రియలు**

*తాడ్వాయి, ప్రభాతవార్త :*

ఏజెన్సీ ప్రాంతంలో ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలంలో మేడిశెట్టి ప్రసాద్ అంటే తెలియని వారుండరు. మండలంలో పలు గ్రామాలలో ఉద్యోగులు, రాజకీయ నాయకులు, పాత్రికేయులు, మహిళా సంఘాలకు సుపరిచితుడు. మండలంలోని కాటాపురంకు చెందిన మేడిశెట్టి ప్రసాద్ ఉన్నత విద్యలు అభ్యసించెను. కామేర్ల వ్యాధి ప్రబలి బుధవారం అకాల మృతిచెందాడు. స్వగ్రామంలోనే అతని అంత్యక్రియలను నిర్వహించారు. ఈ విషయం తెలియడంతో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు దిగ్భ్రాంతి చెందారు. అన్ని పార్టీల నాయకులు, ఉద్యోగులు, కాటాపురం సందర్శించి కుటుంబసభ్యులను పరామర్శించారు. తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రసాద్ అకాల మృతిని తట్టుకోలేకపోయారు. అన్ని వర్గాల ప్రజలకు నోట్లో నాలిక వలెను పనిచేస్తూ అందరూ అభిమానాన్ని చూరగొన్నాడు. కాటాపురం హై స్కూల్‌లో చాలా సంవత్సరాలుగా విద్య వాలంటరీగా పనిచేసి తన విద్యాభోధనతో చాలా మంది విద్యార్థులకు ప్రగతి సాధించడానికి దోహదపడ్డారు. ఇదే గ్రామానికి చెందిన నవీన్ పబ్లిక్ స్కూల్‌లో మొదటి సారిగా ఉపాధ్యాయుడిగా తన సేవలను అందించారు. ఇవే కాకుండా ఎల్ఐసీలో ఏజెంట్‌గా పనిచేస్తూ ములుగు నియోజకవర్గంలోనే తనకు ధీటుగా ఎదిగాడు. ఖమ్మం జిల్లాలోని పలు గ్రామాల ప్రజలకు సేవలందించాడు. మేడిశెట్టి సమ్మయ్య కాటాపురం గ్రామపంచాయతీలో 4వ వార్డు మెంబర్‌గా పనిచేస్తున్నాడు. ఇతనికి ఐదురుగు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. ఇందులో ప్రసాద్ చిన్న కుమారుడు ఉన్నత చదువులు చదివి అందరూ ప్రశంసలు పొందాడు. ప్రసాద్ అకాల మృతితో ఆ కుటుంబం, బందువులు శోకసంద్రంలో మునిగారు. కాటాపురం దాని చుట్టూ గ్రామాలలో విషాదఛాయలు నెలకొన్నాయి. మృతుడి అంత్యక్రియలు జాతరను తలపించేవిధంగా సాగాయి. కాటాపురం, మంగపేట, మల్లూరు, ముప్పెనపెట్టి, చంద్రుపట్ల, హనుమకొండ, రామన్నగూడెం, తిమ్మంపేట, కొత్తపేట, కరకగూడెం, అనంతారం, ఖమ్మం, ఏటూరునాగారం గ్రామాల నుండి వందలాది మంది బంధువులు, అక్కచెల్లెలు వేలాదిగా తరలి వచ్చారు. టిఆర్ఎస్ సీనియర్ నాయకులు దిద్ది మోహన్‌రావు, మండల అధ్యక్షులు మొశెట్టి రమేష్, మైపతి లచ్చం, మద్దూరి ఆదినారాయణ, అల్లె రవి, మండల కోప్షన్ మెంబర్, దిలావర్‌ఖాన్, మహేంద్రాచారి, బందెలతిరుపతి, పల్నాటి సత్యం, గండు భిక్షపతి, వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షులు రామసాయం శ్రీనివాసరెడ్డి, తాడ్వాయి మండల అధ్యక్షులు బాగే నర్సింహులు, అరెం కృష్ణ, వట్టం శోభన్, గుడె సాయం, ఎల్లబోయిన భిక్షపతి, కాంగ్రెస్ పార్టీ కాటాపురం ఎంపీటీసీ మేడిశెట్టి జయమ్మ, ఆనందం, సీనియర్, నాయకులు, ముదాఫర్, హుస్సేన్, తడక రమేష్, సింగిలివిండో డైరెక్టర్ పాలకుర్తి రజిత, రవీందర్, పులి రవి, పులి చిన్ననర్సయ్య, మండల యూత్ అధ్యక్షులు కోడి సతీష్, యూత్ సీనియర్ నాయకులు తిరువాయిమూడి సతీష్‌కుమార్, మద్దూరి రాములు, మద్దూరి రాజు, హోటల్ స్వామి, గడ్డం సత్యం,తోట సత్యం, కరెంటు ఉద్యోగులు, పల్నాటి సరమయ్య, హరీష్‌కుమార్, లైన్‌మెన్ కుశనసతీష్, దేవరకొండ రాజు, మాజీ సర్పంచ్ మేడిశెట్టి నర్సయ్య, నవయువ చైతన్య యూత్ సభ్యులు మేడిశెట్టి నరేష్, గడ్డం రాజు, ఎల్ఐసీ జిల్లా అధికారి రమణారెడ్డి, తమ్మళ్ళ సమ్మయ్య, ముండాది రమేష్, రాజేందర్, శ్రీనివాస్, కొల్లు రవి, రాములు, తదితరులు ఉన్నారు.





# ములుగు వార్త

## హైకోర్టు ఏజిపిగా ములుగు జిల్లా వాసి

**న్యాయం, ధర్మం కోసం కృషి చేస్తా**

**ఏజిపి మేకల గౌతమ్ కుమార్**

*ములుగు, అక్టోబర్ 20, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో ప్రభుత్వ సహాయ న్యాయవాది (ఏజిపి) గా ములుగు జిల్లా జంగాలపల్లి గ్రామానికి చెందిన మేకల గౌతమ్ కుమార్ నియామకమయ్యారు. తెలంగాణ ప్రభుత్వం హోం శాఖ న్యాయ వ్యవహారాల్లో ఏజిపిగా నియమించడం జరిగింది. పేద దళిత కుటుంబంలో పుట్టి బాల్యం నుండి చదువులో చురుకుగా ఉండే గౌతమ్ కుమార్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో 2007 నుండి 2012 వరకు న్యాయశాస్త్రంలో ఎల్ఎల్‌బి, ఎల్ఎల్ఎం పూర్తి చేశారు. అదే విధంగా ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియాలో విద్యార్థి సంఘం నాయకుడిగా క్రియాశీలకంగా వ్యవహరించారు.



హైకోర్టులో న్యాయవాదిగా అనేక మంది ప్రశంసలు పొందారు. గౌతమ్ కుమార్ సేవలను గుర్తించిన ప్రభుత్వం హైకోర్టు ఏజిపిగా నియమించింది. ఆయన నియామకం పట్ల ములుగు జిల్లా ప్రజలు, గ్రామస్థులు, ఉస్మానియా విద్యార్థి సంఘం నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏజిపి మేకల గౌతం కుమార్ మాట్లాడుతూ నా తల్లిదండ్రులు ఎంతో పేదరికాన్ని అనుభవిస్తూ కష్టపడి చదివించడంతో నేను ఈ స్థాయికి చేరుకున్నాని, వారి రుణం ఎప్పటికీ తీర్చుకోలేనని ఆయన తెలిపారు. తనకు విద్యాబుద్దులు నేర్పిన గురువులకు, గ్రామస్థులకు, పెద్దలకు, బంధు మిత్రులకు, జిల్లావాసులకు, శ్రేయోభిలాషులకు, ఉస్మానియా విదార్థిలోకానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. న్యాయం, ధర్మం పరిరక్షణ కోసం తాను ఎల్లవేళలా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## గ్రంథాలయం చైర్మన్‌ను సన్మానించిన మాజీ ఎంపీ

**ములుగు జిల్లా అభివృద్ధికి కేసిఆర్ పెద్దపీట**

**మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్**

*ములుగు, అక్టోబర్ 20, ప్రభాతవార్త :*

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ములుగు ప్రజలపై అభిమానంతో ములుగును జిల్లా చేసి ఎజెన్సీ ప్రాంత ప్రజల అభివృద్ధికి పాటుపడుతున్నారని మహబుబాద్ మాజీ ఎంపీ పోరిక సీతారాం నాయక్ అన్నారు. ములుగు జిల్లా గ్రంథాలయం చైర్మన్‌గా పోరిక గోవింద్ నాయక్ నియామకం కావడంతో ఆయన గురువారం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రజలు ఎక్కువగా నిరక్షరాస్యులు ఉంటారని గుర్తించి ఇక్కడ ప్రజలను విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు గోవింద్ నాయక్‌ను జిల్లా గ్రంథాలయం చైర్మన్‌గా నియమించారని ఆయన తెలిపారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ఉద్యమ సాధన కోసం తన ఉపాధ్యాయ వృత్తిని త్యాగం చేసి, ఆటపాటలతో ప్రజలను ఉద్యమం వైపు కార్యోన్ముఖులను చేశారని ఆయన పేర్కొన్నారు. ఉద్యమకారుడు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పోరిక గోవింద్ నాయక్‌ను సేవలను గుర్తించి అతనికి జిల్లా గ్రంథాలయం చైర్మన్‌గా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి సీతారాం నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడారం ట్రస్ట్‌బోర్డు డైరెక్టర్ ఆదిరెడ్డి, మాజీ ఆత్మ డైరెక్టర్ గడ్డమీద భాస్కర్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు వాంకుడోత్ రాందాసు, వేల్పూరి సత్యనారాయణ రావు, పెట్టం మల్లికార్జున్, యూనివర్సిటీ విద్యార్థి బూక్య అమర్ సింగ్, పోరిక కిరణ్, పోరిక శ్యామల్ కార్యకర్తలు ఉన్నారు.



# పాలంపేట గిరిజనులకు శాపంగా మారిన వాటర్ గ్రిడ్

- కలుషిత నీటి ప్రవాహంతో విషజ్వరాలు
- భారీ వాహనాల రాకపోకలతో రోడ్డు ధ్వంసం
- గిరిజనులు మొరపెట్టుకున్న పట్టించుకోని అధికారులు
- రోడ్డుపై చెట్లు నరికి వేసి నిరసన తెలిపిన గిరిజనులు

**వెంకటాపూర్, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** మండలంలోని పాలంపేట గ్రామంలోని వాటర్ గ్రిడ్ స్థానిక గిరిజనులకు శాపంగా మారింది. కలుషిత నీరు ప్రవహిస్తుండటంతో వారు విషజ్వరాల పాలవుతున్నారు. తమ సమస్యను ఎన్నిసార్లు అధికారులతో మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని గిరిజనులు ఆరోపిస్తున్నారు. విధిలేని పరిస్థితిలో రోడ్డుపై చెట్లను నరికివేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. వివరాలలో వెళితే.., ములుగు జిల్లాలోని వెంకటాపూర్, గోవిందరావుపేట, ములుగు మండలాల ప్రజలకు మిషన్ భగీరథ పథకం ద్వారా రక్షిత నీటిని అందించేందుకు పాలంపేట సమీపంలో రాష్ట్ర ప్రభుత్వం ఫిల్టర్ బెడ్ ఏర్పాటు చేసింది. ఫిల్టర్ బెడ్ నుండి వచ్చే కలుషిత నీరు గిరిజనుల ఆవాసాల ఇండ్ల ముందు నుండే జీవనదిలా నిరంతరం ప్రవహిస్తుండటం వలన పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. ఫలితంగా ఈగలు, దోమలకు నివాసాలుగా మారి రోజు రోజుకు వాటి ఉధృతి పెరిగిపోయి ప్రజలు రోగాలు బారిన పడుతున్నారు. అంతే కాకుండా ఫిల్టర్ బెడ్‌కు వెళ్లే రోడ్డు చిన్న గల్లీగా ఉండటంతో నిత్యం బెల్టర్ బెడ్‌కు వెళ్ళే భారీ వాహనాల కారణంగా రోడ్డు పూర్తిగా ధ్వంసమై పోయిందని గిరిజనుల తెలిపారు. తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుపోగా పట్టించుకోవడం లేదని వారు ఆవేదన చెందుతున్నారు. తమ సమస్యను జిల్లా కలెక్టర్ పట్టించుకొని పరిష్కారం చేయాలని వారు కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ ఆకిరెడ్డి రామ్మోహన్ రావు, వకుళాభరణం శ్రీనివాస్, కొలకాని నర్సయ్య, ఎడం ఎల్లారి, గంట నర్సింగం, చీదం పోశమల్లు, వెలుగొండ మార్కండేయ, రాచమల్ల రాజు, ఎడం సమ్మక్క, దేవల్ల అచ్చమ్మ, ఆక సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.







# కేయూ క్రీడా బడ్జెట్ ఆమోదం

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 20, ప్రభాతవార్త:** విశ్వవిద్యాలయ క్రీడా బడ్జెట్ ఏకగ్రీవ ఆమోదం 2022-23సంవత్సరానికి గాను విశ్వవిద్యాలయ క్రీడా బడ్జెట్‌ను క్రీడా కార్యదర్శిని డాక్టర్ టి.సవితాజ్యోత్స్న గురువారం వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశం సభలో అందచేశారు. మొత్తం రూ.3కోట్ల 67లక్షల 5వేల 654ల మొత్తంను వివిధ పద్దుల కింద కేటాయిచినట్లు ఆమె తెలిపారు. వీసీ ఆచార్య తాటికొండ రమేష్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయ జిమ్ నూతన పరికరాలు, మరమ్మతుల కొరకు 15లక్షలు కేటాయించినట్లు, నూతన కోర్టుల నిర్మాణానికి పదిలక్షలు కేటాయించినట్లు, ఇండోర్ కబడ్డీ క్రీడా నిమిత్తం రూ.5లక్షలు కేటయించినట్లు, అదేవిధంగా క్రీడాకారులకు ఇచ్చే భత్యాలుకూడా రూ.175నుంచి రూ.200లకు, రూ.200నుంచి రూ.250లకు పెంచినట్లు తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి, క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్‌లాల్, ఫైనాన్స్ ఆఫీసర్ తోట రాజయ్యతోపాటు ఇతర సభ్యులు పాల్గొన్నారు.



# పర్యాటక ప్రాంతంగా అభివృద్ధిని వేగవంతంగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** పాలకుర్తి నియోజకవర్గంలో చేపడుతున్న పర్యాటక ప్రాంతాల అభివృద్ధి పనులు వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధికై చేపడుతున్న పనుల పురోగతిని సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాలకుర్తి దేవాలయంలో కళ్యాణ మండపం స్టేజ్ పనులను విస్తరింపచేయాలన్నారు. అదేవిధంగా స్మృతివనం పనులను వేగవంతంగా చేపట్టాలన్నారు. అందుకు సంబంధించి కేటాయించిన రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు త్వరితగతిన అప్పగించాలన్నారు. దేవాలయ ప్రాంగణంలో స్నానాల గదులతోపాటు మరుగుదొడ్ల నిర్మించాలని అదేవిధంగా మెట్లు ఎక్కె భక్తులకు మధ్యమధ్యలో విశ్రాంతి తీసుకునే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులు ఇబ్బందులు ఏర్పడకుండా మరుగుదొడ్లను నిర్మించాలన్నారు. వల్మిడి పర్యాటక ప్రాంత అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారిని ఆదేశించారు. అందుకు సంబంధించిన విద్యుద్దీకరణ పనులను వెంటనే చేపట్టాలని విద్యుత్ ఎస్ఈని కలెక్టర్ ఆదేశించారు. దేవాలయం చుట్టూ డ్రైనేజీ నిర్మించాలని వర్షపునీరు నిల్వ ఉండకుండా చెరువుకు తరలించేలా పనులు చేపట్టాలన్నారు. మరుగుదొడ్లకు తప్పనిసరిగా సోకుపిట్లను ఏర్పాటు చేయాలన్నారు. దేవాలయం పరిసరాలలో సెంట్రల్‌లైటింగ్ చేపట్టాలని, చెత్తాచెదారం తొలగిస్తూ అందమైన పూలమొక్కలను నాటింపచేయాలన్నారు. దేవాలయం గుట్టకింది భాగంలో స్నానాల గదులతోపాటు కమ్యూనిటీ మరుగుదొడ్ల నిర్మింపచేయాలన్నారు. చెరువు దేవాలయంకు మధ్య కళ్యాణకట్ట ఏర్పాటు చేస్తున్నందున ఆయా పరిసరాలలో భక్తుల సౌకర్యాల కొరకు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. భక్తులు విశ్రాంతి తీసుకునేందుకు కాటేజీల నిర్మాణం చేపట్టనున్నామని తెలియచేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, డీఆర్‌డీఏ పీడీ రాంరెడ్డి, ఆర్డీవో మధుమోహన్, పర్యాటకశాఖ అధికారి గోపాలరావు, ఎల క్రిసిటి ఎస్ఈ మల్లికార్జున్, పంచాయతీరాజ్ శాఖ ఈఈ చంద్రశేఖర్, రోడ్లు భవనాల శాఖ ఈఈ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.





# రూ.399లకే రూ.10లక్షల ప్రమాధబీమా

## హెడ్‌పోస్ట్‌మాస్టర్ మొగిళి




**పరకాల, అక్టోబర్ 19, ప్రభాతవార్త**

కేవలం రూ.399 ప్రీమియం చెల్లించి ఏడాది పాటు బీమా పొందవచ్చని పరకాల హెడ్‌పోస్ట్ మాస్టర్ మొగిళి చెప్పారు. గురువారం పరకాల పట్టణంలోని పోస్టల్ సిబ్బందితో కలిసి అంబేద్కర్ సెంటర్ నుంచి బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోస్టుమాస్టర్ మొగిళి మాట్లాడుతూ ప్రమాధంలో వ్యక్తి మరణిస్తే గరిష్ట బీమా రూ.10లక్షలు పొందవచ్చని పూర్తిగా అంగవైకల్యం జరిగినా, పాముకాటుతో విద్యుత్ షాక్‌తో మరణించిన రూ.10లక్షల పరిహారం వస్తుందని అన్నారు. అనారోగ్యం భారిన పడి ఆసుపత్రిలో చేరితే ఆ ఖర్చులను కూడా తపాల శాఖ భరిస్తుందని తెలిపారు. ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుందని ఇప్పటికే వంద మందికి పగా పాలసీ తీసుకున్నారని మర్హం వ్యక్తం చేశారు. ఈ పథకం పూర్తిగా యాక్సిడెంటల్ పాలసీ అని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇన్ని ప్రయోజనాలున్నా తపాలా బీమాలో చేరి దీమాగా ఉండోచ్చని చెప్పారు. ఈ పాలసీ యేడాది పాటు ఫోర్స్‌లో ఉంటుంది. ప్రతి సంవత్సరం రెన్యూవల్ చేసుకుంటే కుటుంబానికి భరోసా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది, నేరేళ్ల రాజు, బండి సమ్మయ్యగౌడ్, చంటి పాల్గొన్నారు.

# ఫైలేరియా, చక్కెర వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలి

## డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్




**చిన్నగూడూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త:** ఈ నెల 20వ తేదీన ఫైలేరియా వ్యాధి నివారణ దినోత్సవ సందర్భంగా 20, 21, 22 తేదీల వరకు ఫైలేరియాకు సంబంధించిన మందులను పంపిణీ చేయాలని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఉగ్గంపల్లి గ్రామంలో నాన్ కమ్యూనిక బుల్ డిసీజ్ (ఎన్‌సిడి) బిపి, షుగర్ వ్యాధికి సంబంధించిన మందుల కిట్లను రోగులకు ఎమ్మెల్యే రెడ్యానాయక్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రంగా ఉంటేనే మన ఆరోగ్యం బాగుంటుందని, దానిని ప్రతి ఒక్కరు ఆచరించి మన ఆరోగ్యాన్ని మనమే మంచిగా చూసుకోవాలన్నారు. అదేవిధంగా అకాల వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదముంది కావున ప్రతి ఒక్కరు ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి కర్ణాకర్, సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం భారతి, ఆశావర్కర్లు జ్యోతి, నిర్మల, అంగన్వాడీ టీచర్లు, టీఆర్ఎస్ నాయకులు కొమురెల్లి, మహిళలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర రెజ్లింగ్ అసోసియేషన్ కోశాధికారి యాదగిరి సుధాకర్

**దుగ్గొండి, అక్టోబర్ 20, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర రెజ్లింగ్ అసోసియేషన్ కోశాధికారిగా యాదగిరి సుధాకర్‌ను ఎన్నుకున్నారన్నారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ కరీంనగర్ తారక హోటల్‌లో రాష్ట్ర రెజ్లింగ్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెజ్లింగ్ క్రీడల అభివృద్ధి కోసం



నిరంతరం పాటుపడతామన్నారు. ప్రతి క్రీడాకారునికి సహాయ సహకారాలు ఉంటాయన్నారు. నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు జాఫర్ బాయ్, ప్రధాన కార్యదర్శి ఎండి.కరీం, చైర్మన్ అఫీజ్ ఖాన్, జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు శానబోయిన రాజ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# డీఎంహెచ్ఓ కార్యాలయం ఎదుట ధర్నా




**-కాంట్రాక్టు ఉద్యోగులందరనీ రెగ్యులర్ చేయాలి**

**-సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం కల్పించాలి**

**-నైట్ డ్యూటీలు, ఓపీ విధులను రద్దు చేయాలి**



*ఎంజీఎం, అక్టోబర్ 20, ప్రభాతవార్త*

వైద్య ఆరోగ్యశాఖలో నేషనల్ హెల్త్ మిషన్ జిల్లా సెలక్షన్ కమిటీల ద్వారా రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తూ రో స్టర్ పద్దతిలో నియమించబడి గత 15 సంవత్సరాలుగా కాంట్రాక్టు పద్దతిలో అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నామని ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని ప్రకటించి నందున రెండవ అర్బన్ హెల్త్ సెంటర్స్ ఏఎన్ఎంలు ఇతర ఏఎన్ఎంలందరినీ యధావిధిగా రెగ్యులర్ చేయాలని గురవారం ధర్నా చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడున్నర సంవత్సరాలుగా కరోనాతో సహవాసం చేస్తూ, విధి నిర్వహణలో పని భారంతో పాటు నైట్ డ్యూటీలు కూడా చేస్తూ విధులు నిర్వహిస్తున్నాము. గతంలో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా ప్రభుత్వం కాంట్రాక్టు ఔట్‌సోర్సి ంగ్ ఉద్యోగులను మానసికంగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. ఈ వెట్టి చాకిరి విధానానికి వ్యతిరేకంగా గురువారం రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో కాంట్రాక్టు ఉద్యోగులందరూ ధర్నా చేస్తున్నామని తెలంగాణ ప్రభుత్వాన్ని ఒకటే కోరుతున్నామని మీరు అధికారంలోకి రాకముందు కాంట్రాక్టు, ఔట్ సోర్సి ంగ్ పద్ధతిని రద్దుచేసి అందరిని పర్మినెంట్ చేస్తామని ప్రకటించి నందున ఆ హామీ ప్రకారం వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సి ంగ్ పద్దతిని రద్దుచేసి అందరిని పర్మినెంట్ చేస్తామని ప్రకటించినందున ఆ హామీ ప్రకారం వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్‌సోర్సి ంగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేసి సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాము. అదే విధంగా రాబోయే రోజుల్లో ప్రభుత్వం మాకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విధులను బహిష్కరించి భారీ ఎత్తు ధర్నాలు చేపడతామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న ఏకెవిఆర్ విద్యార్థులు

*భీమదేవరపల్లి అక్టోబర్ 20 ప్రభాతవార్త :*



ముల్కనూర్ ఏకేవీఆర్ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటరీ విద్యార్థులైన ఏకేవీఆర్ డిగ్రీ విద్యార్థులు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గోని కాలేజీ ఆవరణ పరిశుభ్రతలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ లో పాల్గోన్న విద్యార్థులను అభినందించి మీ ఇంటి ఆవరణ చుట్టు మీ పరిసరాలు చుట్టూ ఉన్న వాళ్ళందరికీ నివసించే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్వచ్ఛభారత్ ఆవశ్యకత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం ఆఫీసర్స్ బాలికల విభాగానికి కుమారస్వామి, బాలుర విభాగానికి చెందిన ప్రోగ్రామ్ ఆఫీసర్ నరేష్ విద్యార్థులు అధ్యాపక బృందం తదితరులు పాల్గోన్నారు.

## చేపల పెంపకం, మేత యాజమాన్యంపై శిక్షణ కార్యక్రమం

**ప్రోగ్రాం కో.ఆర్డినేటర్ డాక్టర్ ఎన్ రాజన్న**

*మామునూర్, అక్టోబర్ 20,ప్రభాతవార్త:*

మామునూరులోని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ ఎన్ రాజన్న అధ్వర్యంలో శాస్త్రవేత్త ల బృందం దుగ్గొండి మండలం గోపాలపురం గ్రామంలోని చేపల చేరువులను పరిశీలించి క్షేత్రస్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా రైతులతో చేపల పెంపకం గురించి చేపలకు మేత యాజమాన్యం సప్లిమెంటరీ ఫీడింగ్ వివిధ అంశాలు వివరిస్తూ, చేపల బరువును బట్టి మూడు నుంచి ఐదు శాతం వరకు మేత ఇవ్వాలని సూచించారు. అలాగే చేప యొక్క ఎదుగుదల చేపలకు ప్రొటిన్ 30నుంచి 35 శాతం ఇవ్వడం ద్వారా రైతు నష్టపోకుండా ఉంటాడని తెలియపరిచారు. చేపల పెంపకంలో సైజును బట్టి ప్రోటీన్ ఇవ్వాలని అలాగే చేపల చరువులలో పెంపకానికి సంబంధించి చేప పిల్లల ఎంపిక, చేపల చెరువుల తయారీ, నీటి యాజమాన్యం, ఆరోగ్య యజమాన్యం గురించి రైతులు ఎప్పట కప్పుడు పరిశీలించాలని దీని ద్వారా రైతు అధిక దిగుబడిన సాధించవ చ్చునని సూచించారు. ప్రోగ్రాం మత్స్య శాస్త్రవేత్త డాక్టర్ ఎం శ్యాం ప్రసాద్, డాక్టర్ బి.రవీందర్, చేపల పైంపకం దారులు పాల్గోన్నారు.




## ఆరోగ్యశ్రీ ద్వారా గుండె శస్త్ర చికిత్సలో అరుదైన రికార్డు సంరక్ష హాస్పటల్స్

*ప్రభాతవార్త, పోచమ్మమైదాన్*



గ్రేటర్ వరంగల్ మహానగరంలోని సంరక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌లో రెండున్నర నెలల కాలంలో ఆరోగ్య శ్రీ ద్వారా 27 మందికి గుండె శస్త్రచికిత్సలు 100% విజయవంతం అన్ని ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా జరిగినవని, రాష్ట్రంలోని (హైదరాబాద్ మినహా) వరంగల్ మహానగరంలో మొట్టమొదటి సారిగా సంరక్ష స్పెషాలిటీ హాస్పటల్ నందు గత రెండున్న నెలల కాలంలో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 27 గుండె శస్త్ర చికిత్సలు 100% విజయవంతం అయినవని తెలుపుటకు మా డాక్టర్ల టీం, అనస్థీషియా, వైద్య నిపుణులు, హాస్పటల్ యాజమాజన్యం, సంతోషం వ్యక్తం చేస్తున్నాము. ఈ రెండున్నర నెలల కాలంలో ఇంత పెద్దసంఖ్యలో 27 శస్త్రచికిత్సలు జరపడంతో పాటు అన్ని విజయవంతం అయి రోగులు పూర్తి ఆరోగ్యంతో డిశ్చార్జ్ అవడం తెలంగాణ రాష్ట్రంలోనే ప్రథమం అని తెలుపుటకు గర్వపడుతున్నాము. టీవీఎస్ (కార్డియో థోరాసిక్, వ్యాస్కులార్ సర్జన్) డాక్టర్ శ్రీనివాస్ ఆర్ దుస్సా సారథ్యంలో డాక్టర్లు లక్ష్మీదీపక్, డాక్టర్ సుధాకర్ రావు, డాక్టర్ శ్రవన్ ఆధ్వర్యంలో ఆపరేషన్లు విజయవంతంగా జరిపినాము. ఆపరేషన్ల తరువాత మా డాక్టర్లు, పోస్ట్ ఆపరేటివ్ స్టాఫ్, నర్సి ంగ్ స్టాఫ్ పారామెడికల్ చికిత్సలు జరిగిన రోగులను కంటికి రెప్పలా కాపాడి 100 శాతం సక్సెస్‌ను సాధించగలిగాము. ఈ రెండున్నర నెలల కాలం 27 గుండె శస్త్ర చికిత్సలకు సంరక్ష సూపర్‌స్పెషాలిటీ హాస్పటల్‌లో అందించిన ప్రోత్సాహం మమ్ములను మరింత ఉత్సాహంతో వైద్యసేవలను అందిస్తున్నామని తెలిపారు. సంరక్ష హస్పటల్స్ డాక్టర్ పోల నటరాజ్, డాక్టర్ సామేల్, డాక్టర్ శ్రీనివాస్, సంరక్ష హస్పటల్స్ వైద్య నిపుణులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాటంలో రజాకార్లను తరిమిన ప్రాంతం

**ఆధిలోనే మరిచిన గ్రామ అధికారులు**

*ఎల్కతుర్తి, అక్టోబర్ 20, ప్రభాతవార్త*

ఎల్కతుర్తి మండలంలోని జీలుగుల గ్రామంలో చరిత్ర జరిగిన సత్యం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో మూలో రజాకారుల అరాచకాలకు ఏర్పడ్డ బురుజు సుమారు 68 ఏండ్ల పోరాటంలో గ్రామాన్ని కడుపులోదాచుకున్న చరిత్ర వివరాలలోకివెళితే ఆంగ్లేయుల నుంచి భారతదేశం 1947లో విడిచి వెళ్లగా నిజాం పాలన 1984లో తెలంగాణ రాష్ట్రంలో 16 జిల్లాలుగా నైజాం ప్రభుత్వం కింద 8 తెలుగు మాట్లాడే రాష్ట్రాలు 3 జిల్లాలు ఉండగా హైదరాబాద్‌ను రజాకార్లు అస్తగతం చేసుకొనుటకు సయ్యద్‌కాసిం రజ్వీ అనే ముస్లీం రజాకార్లకు అధిపతిగా ఉండి రజాకార్లను గ్రామాల్లో అరాచకాలు చేయించి గ్రామంలో పటేల్ పట్వారీ వ్యవస్తను పటిష్టం చేసి గ్రామాల్లో ప్రజలను ఊచకోత మత మార్పిడి కోసం ప్రత్యేకంగా ఉన్నారు. మహిళలపై దౌర్జన్యాలు రజాకార్ల చేష్టలు మితిమీరగా గ్రామాల్లో చిన్న చిట్కా యువకులు ఏకమై గ్రామ కూడలిలో రజాకార్లు గ్రామాల్లోకి చొరబడకుండా భూర్జు లాంటి ఎత్తైన ప్రదేశంలో రక్షణ కవచం ఏర్పాటు చేసుకొని బడిషెలు, రాళ్ల నిప్పి కొట్టగా వాటి తాకిడికి దెబ్బలకు తట్టుకోలేక పరుగు పెట్టే వారని జీలుగు గ్రామస్థులు తెలిపారు. ఈ భూర్జు యొక్క చరిత్ర ఎంతో ఉందని ఇలాంటి కట్టడాలున్న అలాగే బూర్జులోకి గ్రామస్థులు మాత్రమే ఎక్కేవారే కానీ శత్రువులు మాత్రం ఎ క్కేవారు కాదని అన్నారు. తెలంగాణ ప్రాంతంలో ప్రజలపై దాడులు చేసి హింసించే వారని ప్రజలు చరిత్ర తెలుపుతుంది.



## దోమ కాటు వ్యాధి నిరోధక మాత్రలు ముందే వాడాలి

*సంగెం, అక్టోబర్ 20, ప్రభాతవార్త*

దోమకాటు వల్ల కలిగే ఫైలేరియా బోధకాలు వాపు రాకుండా ముందు జాగ్రత్త చర్యగా వ్యాధి నిరోధక మాత్రలు ముందే వాడాలని వరంగల్ జిల్లా ప్రోగ్రాం వైద్యాధికారి డాక్టర్ చల్లా మధుసూదన్ తెలిపారు. సంగెం మండలం గవిచర్ల మోడల్ స్కూల్‌లో వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫైలేరియా వ్యాధి నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైద్యాధికారి చల్లా మధుసూదన్, సంగెం మండల ఎంపీపీ కందకట్ల కళావతితో కలిసి ఫైలేరియా నిర్మూళన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా



డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ దోమకాటు వల్ల వచ్చే అత్యంత అసూయత కలిగించే బోధకాలు వ్యాధి నివారణ కోసం ముందే బోధకాలు మాత్రలు ప్రతి ఒక్కరు వేసుకోవాలని ఈ వ్యాధి వ్యాప్తి చెందకుండా గ్రామాల్లో స్థానిక సర్పంచ్‌లు గ్రామాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామవీధులను ఇంటి పరిసరాలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని ఆయన సూచించారు. ఎంపీపీ కళావతి మాట్లాడుతూ వ్యాధి రాకముందే మాత్రలు తీసుకొని జాగ్రత్తలు పాటించాలని వ్యాధి వచ్చిన తరువాత బాధపడడం శూన్యమని ఆమె తెలిపారు. గ్రామాల్లో దోమలు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సర్పంచ్‌లకు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దొనికెన రమా శ్రీనివాస్, ఎంపీటీసీ సంపత్ రెడ్డి, ఎండీ రెహమాన్, డాక్టర్ నాగమణి, సీహెచ్ఓ సత్యరాజు, విద్యా కమిటీ చైర్మన్ బలరామ్, తదితర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## జానపద నృత్యపోటీలలో సత్తాచాటిన కస్తూర్బా గాంధీ విద్యార్థినీలు

స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 20, ప్రభాతవార్త: ఎస్‌సీఈఆర్‌టీ అండ్ సమగ్ర శిక్షా తెలంగాణ ఆధ్వర్యంలో జనగామ జిల్లాకేంద్రంలో గురువారం జరిగిన జిల్లాస్థాయి జానపద నృత్య పోటీలలో స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం నమిలిగొండ కళాశాల విద్యార్థినీలు ప్రథమ బహుమతి గెలుపొందారు. ఈసందర్భంగా విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ రేణుక, అధ్యాపక సిబ్బంది విద్యార్థినీలను అభినందించారు.



**-పరుగు పందెంలో రాష్ట్రస్థాయికి మోడల్‌స్కూల్ విద్యార్థిని..:**

జనగామ జిల్లాస్థాయి నుంచి అథ్లెటిక్స్ సెలక్షన్‌లో స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని మోడల్‌స్కూల్‌లో సీఈసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న దారా రక్షిత రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కె.శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థిని హన్మకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఈనెల 22,23వ తేదీలలో జరిగే పరుగుపందెంలో పాల్గొంటుందని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన రక్షితను ప్రిన్సిపాల్‌తోపాటు అధ్యాపక బృందం, పీడీ అశోక్ అభినందించారు.

## వాహనాలకు సరియైన పత్రాలు కలిగి ఉండాలి

### - ఏసీపీ డి.రఘుచందర్

స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 20, ప్రభాతవార్త: వాహనదారులు తమ వాహనాలకు సరియైన పత్రాలు కలిగి ఉండాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ డి.రఘుచందర్ తెలిపారు. గురువారం మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో ఏసీపీ డి.రఘుచందర్, సీఐ అల్లె రాఘవేందర్ ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా 20మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఈసందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ రోడ్డుపై వెళ్లే వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలని తెలిపారు. అదేవిధంగా మద్యంతాగి వాహనాలు నడుపరాదని దాని వలన రోడ్డు ప్రమాదంలో ప్రాణాపాయం జరుగుతుందని పేర్కొన్నారు. వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి సంబంధించిన బీమా, పొల్యూషన్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని ఒకవేళ మైనర్ పిల్లలు వాహనదాలు నడుపుతూ పోలీసులకు చిక్కినట్లయితే వాహనాన్ని సీజ్ చేసి తల్లిదండ్రులపై కేసునమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమలో జనగామ రూరల్ సీఐ సంతోష్, రఘునాథపల్లి ఎస్‌ఐ వీరేందర్, స్టేషన్‌ఘన్‌పూర్ ఎస్‌ఐ శ్రావణ్‌కుమార్, లింగాలఘణపురం ఎస్‌ఐ రఘుపతి, పోలీస్‌సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్ ముందు గొల్లకురుమల ధర్నా

### - కబ్జాదారులనుంచి తమ భూమిని కపాడాలని కలెక్టర్‌కు వినతి

### - తమకు పట్టాపాసుపుస్తకాలు అందించాలి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : బీరప్ప దేవాలయానికి చెందిన భూమిని కబ్జాదారుల నుంచి కాపాడి తమకు పట్టాచేయాలని లింగాలఘణపురం మండలం కళ్లెం గ్రామానికిచెందిన నక్కీర్తి ఐలయ్య, మాదరబోయిన ధర్మయ్య, నక్కీర్తి సుదర్శన్, నక్కీర్తి ఐలమల్లయ్యల ఆధ్వర్యంలో గొల్లకురుమలు 40మంది కలిసి జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ప్లకార్డులతో ధర్నా చేశారు. అనంతరం బీరప్పదేవాలయానికి సంబంధించిన 2.20ఎకరాల భూమికి పట్టాపాసుపుస్తకాలు అందించాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా కళ్లెం గ్రామ గొల్లకురుమలు మాట్లాడుతూ తమ ఆరాధ్యదైవం అయిన బీరప్ప దేవాలయ నిర్మాణంకోసం సర్వే నంబర్ 22లో గ్రామ రజక కులస్తులకు చెందిన ఒక ఎకరం భూమిని 1990, ఏప్రిల్ 1వ తేదీన కొనుగోలు చేశామని, అనంతరం నక్కీర్తి ఐలయ్య, మాదరబోయిన ధర్మయ్య, నక్కీర్తి సుదర్శన్, నక్కీర్తి ఐలమల్లయ్యలు ఇదే సర్వేనంబర్‌లో 1.20ఎకరాల భూమిని లింగాల చిన్నకృష్ణారెడ్డి వద్ద కొనుగోలుచేశారని తెలిపారు. కానీ మొత్తం 2.20ఎకరాల భూమికి పట్టా పాసుపుస్తకాలు ఇప్పటికీ అందలేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన ధరణి పోర్టల్‌లో ఉన్న లొసుగులు గమనించిన కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొత్తపేట భాస్కర్, రవి, కనుకరాజు, సూరయ్య లు రజకులను రెచ్చగొట్టి తమకు చెందిన బీరప్ప దేవాలయ భూమి 2.20ఎకరాలను అక్రమంగా కబ్జా చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. తమకు చెందిన భూమికి పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పించి కబ్జాదారులనుంచి తమ భూమిని కాపాడాలని వారు ఈసందర్భంగా కోరారు.



## టైఫాయిడ్ వ్యాధి అరికట్టేందుకు వ్యాక్సినేషన్ అనివార్యం

జనగామ టౌన్, అక్టోబరు 20, ప్రభాతవార్త: చిన్నపిల్లలు టైఫాయిడ్ వ్యాధిబారిన పడకుండా వ్యాక్సినేషన్ చేయించాలని లయన్స్ ఇంటర్నేషనల్ 320ఎఫ్ జిల్లా గవర్నర్ లయన్ కన్నపరశురాములు అన్నారు. గురువారం ఉదయం ఏకశిల పబ్లిక్‌స్కూల్ విద్యార్థులకు టైఫాయిడ్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. లయన్స్‌క్లబ్ జనగామ ఆబాద్ సురక్ష వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏకశిల విద్యాసంస్థల కార్యదర్శి చిర్ర ఉపేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో లయన్స్‌గవర్నర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో వ్యాక్సినేషన్ విషయంలో సురక్ష వెల్ఫేర్ సొసైటీ చేస్తున్న సేవలను అభినందించారు. ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు ఇచ్చే ఆహారం, నీరు కలుషితం కాకుండా చూసుకోవాలని అన్నారు. ప్రస్తుత కాలంలో పెద్దలు కూడా టైఫాయిడ్ వ్యాక్సినేషన్ విషయంలో అశ్రద్ధ చేయకుండా ప్రతీ ఒక్కరూ వ్యాక్సినేషన్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు బచ్చు రమేష్,కార్యదర్శి గట్టు రాధాకృష్ణ, సురక్ష వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు రాగికర్నాకర్, డాక్టర్ కార్తిక్, అమర్, రాజు, అరుణ్‌కుమార్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు జిల్లాస్థాయి జానపద నృత్య పోటీలు

### - ప్రథమస్థానంలో కేజీబీవీ-స్టేషన్‌ఘన్‌పూర్

జనగామ టౌన్, అక్టోబరు 20, ప్రభాతవార్త: విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలంటే చదువుతోపాటు సహా పాఠ్య కార్యక్రమాలు అవసరమని డీఈవో రాము అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులోని సెయింట్ మేరీస్‌లో గురువారం 8,9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు జరిగిన జిల్లాస్థాయి జానపద నృత్యపోటీలను బాలికల సాధికారత అధికారిణి, జిల్లా సైన్స్ అధికారిణి గౌసియాబేగం కన్వీనర్‌గా వ్యవహరించగా, ముఖ్యఅతిథిగా డీఈవో కె.రాము హాజరయ్యారు. ఈసందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ, పంచాయతీరాజ్, ఎయిడెడ్, కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు బాలబాలికలకు సమాన అవకాశాలు, శిశువుల అభివృద్ధిలో ఉమ్మడి కుటుంబాల పాత్ర, పర్యావరణ పరిరక్షణ, మాదకద్రవ్యాల వినియోగాన్ని నివారించడం, కౌమారదశలో ఆరోగ్యకరమైన సంబంధాలు అనే అంశాలపై నిర్వహించిన జానపద నృత్యపోటీల్లో పాల్గొనాల్సి ఉండగా పర్యావరణ పరిరక్షణ అనే అంశాన్ని తీసుకుని ఐదు లేక ఆరుగురు విద్యార్థుల బృందంగా ప్రదర్శించారు. ఫోక్‌డాన్స్‌లో 8,9వ తరగతి విద్యార్థులు పాల్గొనగా జిల్లాస్థాయి పోటీల్లో ఏడుపాఠశాల లనుంచి 56మంది బాలబాలికలు, మేకప్, డైరెక్టర్ విభాగాలకు టీచర్లు పాల్గొన్నారు. కాగా పోటీలలో జిల్లాస్థాయి మొదటి స్థానంలో స్టేషన్‌ఘన్‌పూర్ కేజీబీవీ నిలిచి రూ.1800నగదు గెలుపొందగా, రెండవస్థానంలో శామీర్‌పేటకు చెందిన జిల్లాపరిషత్ సెకండరీ పాఠశాల రూ.1200 గెలుపొందగా, మూడవ స్థానంలో రఘునాథపల్లికిచెందిన కేజీబీవీ నిలిచి రూ.900 నగదు బహుతులుగా గెల్చుకున్నాయి. కాగా, జిల్లాస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచిన కేజీబీవీ-స్టేషన్‌ఘన్‌పూర్ జట్టురాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటు దన్నారు. ఈసందర్భంగా డీఈవో రాము, జిల్లా సైన్స్ అధికారిణి గౌసియా బేగం మాట్లాడుతూ విద్యార్థులు జానపద నృత్యాల అంశాలను ప్రతిబింబించేలా అద్భుతమైన ప్రతిభను కనబర్చారని వారు కొనియాడారు.



## బోధకాల వ్యాధినివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలి

స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 20, ప్రభాతవార్త: జాతీయ బోధకాల నిర్మూలనలో భాగంగా బోదకాలు వ్యాధి నివారణకోసం మండలంలోని తాటికొండ గ్రామ పీహెచ్‌సీలో గ్రామ ప్రజలందరి చేత సామూహిక ఎంసీడీ మందుల కిట్టు, ఎండిఎ, ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ కార్యక్రమాన్ని గ్రామసర్పంచ్ చల్లా ఉమాసుధీర్‌రెడ్డి చేతుల మీదుగా గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బోధకాల వ్యాధి నివారణకోసం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మందులను గ్రామంలోని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి చెందిన అభివృద్ధి పనులను సర్పంచ్ ఉమా సుధీర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ వైస్ ఎంపీఈప చల్లాసుధీర్‌రెడ్డి, ఉపసర్పంచ్ మారపాక రాములు, మెడికల్ ఆఫీసర్ విజయ్‌కిరణ్, కమ్యునిటి హెల్త్ ఆఫీసర్ కిషన్‌రావు, ఏఎన్ఎం నాగరాణి, ఎలీషా, స్టాఫ్‌నర్సు షాహిని, ఆశ కార్యకర్తలు మాధవి, జ్యోతి, సబీన, రజిత, అంగన్‌వాడీ టీచర్ ధనలక్ష్మీ, యూత్ నాయకులు బాణాల సమ్మయ్య, మేకల అనిల్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# పర్యవేక్షణ లేకనే ఇష్టమొచ్చినట్లు ఎరువుల విక్రయాలు

-ఉదాసీనంగా తనిఖీల పేరుతో కాలం గుడుపుతున్న అధికారులు

-వ్యవసాయ అధికారుల కనుసన్నలోనే అక్రమంగా వ్యాపారం

-అక్రమాలకు పాల్పడిన దుకాణాల లైసెన్సులు రద్దు చేయాలి...

-పిఏసిఎస్ వైస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావు



మల్హర్‌రావు, అక్టోబర్ 20, ప్రభాతవార్త

ఎరువుల దుకాణాలపై వ్యవసాయ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కొందరు ఎరువుల దుకాణాల యజమానులు అక్రమాలకు పాల్పడుతున్నారని పిఏసిఎస్ వైస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావు అన్నారు. గురువారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ..వ్యవసాయ శాఖ అధికారి కనుసన్నల్లోనే కొందరు ఫెర్టిలైజర్ షాపుల యజమానులు అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఉన్నతాధికారుల మెప్పుకోసం నామమాత్రంగా తనిఖీలు చేస్తూ ఎరువుల అక్రమ వ్యాపారాలకు అండగా ఉంటూ రైతులను నిలువునా మోసం చేస్తున్నారని ఆరోపించారు. మండలంలో కొందరూ వ్యాపారులు నిషేధిత గ్లైపోసెట్ గడ్డి మందులు, కాలం చెల్లిన మందులు, ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు బిల్లులు ఇవ్వకుండా విక్రయిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. ఇటీవల మండలంలోని ఎరువుల దుకాణంలో గడువు తీరిన ఎరువులు, నకిలీ విత్తనాలతో రైతులను నిలువునా మోసం చేస్తున్నారని తనిఖీల్లో వెల్లడైన సంబంధిత ఎరువుల దుకాణం లైసెన్సు రద్దుచేసి పీడీ యాక్టు పెట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై మండిపడ్డారు. సొసైటీలో సబ్సిడీపై వస్తున్న ఎరువులను కొందరూ వ్యాపారులు డిసిఎంఎస్ కేంద్రాలకు తరలిస్తూ అడ్డగోలు ధరలకు విక్రయిస్తున్నారని, సొసైటీకి వచ్చే లక్షలాది రూపాయల కమీషన్‌లు జేబులో వేసుకుంటూ రైతుల నడ్డి విరుస్తున్నారన్నారు. నిషేధిత మందులు, విత్తనాలు విక్రయిస్తూ పట్టుబడ్డ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోకుండా మామూళ్ళ తీసుకుని వదిలేశారని ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు మండల వ్యాప్తంగా ఉన్న ఎరువుల దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి సంబంధిత యాక్ట్ కింద చర్యలు చేపట్టాలని, లేకుంటే వ్యవసాయ శాఖ కమీషనర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.




## అథ్లెటిక్స్‌లో గిరిజన బాలికల విద్యార్థినీల ప్రతిభ

కాటారం, అక్టోబర్ 20, ప్రభాతవార్త



ఈనెల 17, 18, 19న కరీంనగర్, వరంగల్ జోనల్ స్పోర్ట్స్ మీట్‌లో అథ్లెటిక్స్ విభాగంలో కాటారం గిరిజన బాలికల పాఠశాల నుండి 12మంది విద్యార్థులు పాల్గొన్నట్లు పాఠశాల/కళశాల ప్రిన్సిపాల్ ఎన్.చైతన్య గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. కాగా అథ్లెటిక్స్‌కు సంబంధించిన పలు విభాగాల్లో మొత్తం 64బహుమతులను విద్యార్థులు గెలుచుకున్నట్లు ప్రిన్సిపాల్ ఎన్.చైతన్య తెలిపారు. ఈసందర్భంగా క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీలను ప్రిన్సిపాల్ ఎన్.చైతన్య, సిబ్బంది అభినందించారు.

## డిఎస్పిని కలిసిన నాయకపోడ్ సంఘం నాయకులు

కాటారం, అక్టోబర్ 20, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా నాయకపోడ్ సేవా సంఘం జిల్లా కమిటీ ఇటీవల నియామకం కాగా గురువారం కాటారం డిఎస్పి కార్యాలయంలో డిఎస్పి గడ్డం రామ్మోహన్ రెడ్డిని నాయకపోడ్ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు గొట్టం భూమయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కండెల రాంచంద్రం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. నాయకపోడ్ సేవా సంఘం నాయకులు డిఎస్పి రామ్మోహన్ రెడ్డికి పూల బోకేను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం నాయకపోడ్ సేవా సంఘం నాయకులతో డిఎస్పి మాట్లాడుతూ..ఈప్రాంతంలో పోడు భూముల సమస్యలు అధికంగా ఉన్నాయని వాటిని సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. అదేవిధంగా అసాంఘిక శక్తులతో చేతులు కలపవద్దని అన్నారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించుకున్న పోలీసులకు సమాచారం అందించి నిర్వహించుకుంటామని సంఘ బాధ్యులు తెలిపారు. జిల్లాలోని ఆయా మండలాల్లో మండల, గ్రామ కమిటీలను నిర్వహించుకొని ఐక్యమత్యంగా ఉంటామని, శాంతియుతంగానే ర్యాలీలు నిర్వహించుకుంటామని డిఎస్పికి తెలిపినట్లు ప్రకటించారు. ఈకార్యక్రమంలో వారితో పాటు నాయకపోడ్ సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బెల్లంకొండ పోచయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి రమేష్, గుంటి లక్ష్మణ్, ఇనుముల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

మల్హర్‌రావు, అక్టోబర్ 20, ప్రభాతవార్త



మండలంలోని రుద్రారం గ్రామంలోని జ్యోతి సాయి, వెంకటేశ్వర, సంతోష్ సాయి, డిసిఎంఎస్ ఎరువుల, పురుగు మందుల దుకాణాల్లో గురువారం మండల వ్యవసాయ అధికారి ముంజ మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఎరువుల నాణ్యత ప్రమాణాల పరీక్ష కొరకు పలు నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపినట్లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..రైతులు ఎరువులు కొనుగోలు చేసేందుకు ఆధార్ సహాయంతో ఈపాస్ మిషన్ ద్వారా మాత్రమే తీసుకోవాలని తెలిపారు. పురుగు మందులు కొనుగోలు చేసే సమయంలో బిల్లులు తీసుకోవాలన్నారు. మండలంలోని అన్ని షాపుల్లో తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## డిఎస్పిని కలిసిన ఇనుకొండ వెంకట్ రెడ్డి

మహాముత్తారం, అక్టోబర్ 20, ప్రభాతవార్త

ఇటీవల కాలంలో కాటారం డిఎస్పిగా గడ్డం రామ్మోహన్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టగా గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఇనుకొండ వెంకట్ రెడ్డి డిఎస్పి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా పలకరించి శాలువాతో సన్మానించారు.




## సీఐటియు ఫిట్ సెక్రటరీగా గురువయ్య

భూపాలపల్లి, అక్టోబర్ 20, ప్రభాతవార్త



సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటియు) భూపాలపల్లి ఏరియా కేటికే 1వ గని ఫిట్ సెక్రటరీగా పరిటాల గురువయ్యను నియమించినట్లు ఆ సంఘం బ్రాంచి కార్యదర్శి కంపేటి రాజయ్య వెల్లడించారు. గురువారం గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఈ ఎన్నిక జరుగగా నాయకులు, కార్యకర్తలు గురువయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు, నాయకులు సంపత్‌రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తీజ్ వేడుకల్లో పాల్గొన్న పుట్ట శైలజ

మహాముత్తారం, అక్టోబర్ 20, ప్రభాతవార్త



మహాముత్తారం మండలంలోని రెడ్డిపల్లి, బోర్లగూడెం, పెగడపల్లి, తీజ్ త్సవాల్లో టిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు ఆదేశాల మేరకు మంథని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పుట్ట శైలజ గురువారం మహాముత్తారం మండలంలో పర్యటించారు. ఈసందర్భంగా లంబాడ సోదర, సోదరిమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నేటి హైటెక్ యుగంలో కూడా లంబాడ కులస్థులు అనాధిగా వస్తున్న సంస్కృతీ సాంప్రదాయాలను తూచ తప్పకుండా పాటిస్తూ ఒక వేదికగా అందరూ కలిసికట్టుగా తీజ్ ఉత్సవాల్లో పాల్గొనడం శుభప్రదాయమని అన్నారు. ఈకార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్ సోమ శాంత కుమార్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కల్వచర్ల రాజు, రైతుబంధు మండల అధ్యక్షుడు మార్క రాము గౌడ్, సింగిల్ విండో వైస్ ఛైర్మన్ వెల్మరెడ్డి అనిల్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం మంథని నియోజకవర్గ అధ్యక్షురాలు కేదారి గీత, మండల మహిళ అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి, బోర్లగూడెం ఎంపిటీసీ వసంత, మాజీ ఎంపిపిలు వెంకటస్వామి, రత్నం కిష్టయ్య, యూత్ అధ్యక్షులు జైపాల్ నాయక్, సోషల్ మీడియా ఇంచార్జ్ కోర్రాల్ల శ్రీనివాస్, మండల నాయకులు చిదిరాల దేవేందర్ రెడ్డి, మేడిపల్లి సతీష్, జాడీ రాజేష్, ఆవుల రాజేందర్, రావిల్ల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## 7వ జాతీయ మహా సభల కరపత్రాల ఆవిష్కరణ

టేకుమట్ల అక్టోబర్ 20 ప్రభాతవార్త

చాందానగర్ హుగ్లీ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో నవంబర్ 14,15తేదీలలో జరిగే 1వ జాతీయ మహా సభల కరపత్రాలను.అఖిత భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం రాష్ట్ర కన్వీనర్ మారపెల్లి మల్లేష్ గురువారం ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో గ్రామీణ కూలీల కోసం వారి హక్కు కోసం వామపక్ష పార్టీల పోరటాల ఫలితంగానే,జాతీయ గ్రామీణ ఉపాధి హమీ చట్టం 2005లో చేయడం జరిగిందన్ని ఆయన అన్నారు. ప్రభుత్వం ఈ చట్టాన్ని పటిష్టంగా అమలు పరచకుండా నీరు గరుస్తావుందన్ని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు సంగి రాజు, ఆకునూరి జగన్,కసరవేని కుమార్,లింగమూర్తి,తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ప్రత్యేక సెంటర్‌ను ఏర్పాటు చేయాలి

*కోల్‌బెల్ట్, అక్టోబర్ 20, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణంలో ఉన్న మటన్, చికెన్, ఫిష్ దుకాణాలకు ప్రత్యేకమైన బజార్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్ వ్వీనర్ నాగుల అరవింద్ డిమాండ్ చేశారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ రోడ్లపైన అట్టి దుకాణాలు కొనసాగుతున్నందున రోడ్డు మీద నుండి వెళ్లే వాహనాల దుమ్ము, దూళీ ఆయా చికెన్, మటన్, ఫిష్ల మీద పడి ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. నగర పంచాయతీ పాలక వర్గం, ఎంఎల్ఏ ప్రత్యేక చొరవ చూపి ప్రత్యేక స్థలం కేటాయించాలని ఈ సందర్భంగా కోరారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ వేగవంతం చేయాలి

*భూపాలపల్లి, అక్టోబర్ 20, ప్రభాతవార్త*



కాళేశ్వరం ప్రాజెక్టులో భారీగా అవినీతి జరిగిందని, నాణ్యత కొరవడిందని, రీ డిజైన్ పేరుతో లక్షల కోట్లు వృధా అయినందున సీబీఐ విచారణ వేగవంతం చేయాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపం ఉన్నందున వేలాది ఎకరాల పంట నీట మునిగిందని, దీంతో రైతులు ఆర్థికంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత వరకు ప్రాజెక్టు కింద ఒక్క ఎకరాకు నీరు అందించలేదని, భూపాలపల్లి జిల్లా వాసులకు కనీసం తాగునీటిని అందించలేదని ఆరోపించారు. ఇప్పటికే పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల ఢిల్లీలో సీబీఐకి పిర్యాదు చేయటం జరిగిందని, కేసిఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే సీబీఐ విచారణను ఎదుర్కోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజల బాగోగులను మరిచిన కేసిఆర్ గత పది రోజులుగా ఢిల్లీలో ఉన్నారని, కేసిఆర్‌కు ప్రాజెక్టు ఏటిఎంగా మారిందని అన్నారు. ప్రాజెక్టు పేరుతో కేసిఆర వేయిల కోట్లు సంపాదించారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి విషయంలో తమ పార్టీ పోరాట కార్యక్రమాలను చేపడుతుందని వెల్లడించారు. నాయకులు సుధాకర్, అర్జున్, తిరుపతి, రాజిరెడ్డి, ప్రశాంత్, శ్రీకాంత్, మహేందర్, పవన్, శంకర్‌లు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలను అడ్డుకున్న అధికారులు

*భూపాలపల్లి, అక్టోబర్ 20, ప్రభాతవార్త*

పట్టణంలోని సుభాస్‌కాలనీ కమ్యూనిటి హాల్ పరిసర ప్రాంతంలో సింగరేణి స్థలంను కొందరు కాలనీ వాసులు దౌర్జన్యంగా ఆక్రమించుకొని హద్దులు వేసుకుంటుండగా సింగరేణి ఎస్టేట్, సర్వే, సెక్యూరిటి, పోలీసులు గురువారం అడ్డుకున్నారు. సింగరేణి స్థలాలను అక్రమంగా ఆక్రమిస్తే చర్యలు తీసుకోవటం జరుగుతుందని అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు.



# ఇది ఏ కాలమో....

-వానకాలమా..శీతకాలమా..
మరో ఎండకాలమా...?
-అన్నదాతలు ఆశలు ఆగమాగం
-ప్రకృతితో వ్యవసాయం చేయాలంటే అసాధ్యం
-గతంలో మంత్రులు పర్యటించి అన్నదాతల కన్నీటి గాధను విన్నారే గానీ ఎలాంటి భరోసా లేదు..

*రేగొండ, అక్టోబర్ 20, ప్రభాతవార్త*

గత మూడు నెలల నుండి నిత్యం కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగిపోతూ, పంటలన్నీ నేలమట్టమై గంపెడు ఆశలతో ఎదురుచూస్తున్న తరుణంలో ఇది ఏకాలమో అర్థం కానీ పరిస్థితిలో అన్నదాతలు ఆగమాగమై కన్నీరు కారుస్తూ ఆవేదన వ్యక్తం చేస్తూ 'ప్రభాతవార్త'కు వెలిబుచ్చుకున్నారు. అన్నదాతలు పంటలపై పెటుబ్బడి పెట్టి ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న తరుణంలో గత నాలుగు నెలల నుండి క్రమేపి వర్షాల ప్రభావం వల్ల రైతులకు చెమటలు రావలసిన బదులుగా రైతులకు కన్నీటి నుండి రక్తం కారుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ కాలంలో పత్తి విత్తి సుమారు నాలుగు నెలలు కావస్తుంది. ఎంతో కొంత దిగుబడి సాధించి కుటుంబ పోషణకు ఉపయోగపడుతుందని ఆశతో ఎదురుచూస్తున్న సమయంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల అన్నదాతలు ఆగమైపోతున్నామని, ప్రకృతి చూసి వ్యవసాయం చేయాలంటే అసాధ్యంగా మారిందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

**-వాతావరణ విపత్తులు**

ఇది ఏ కాలమో అన్నదాతలకు అర్థమైతలేదని, ఉదయం పూట చలిగా ఉండి మధ్యాహ్నం ఎండలు కొడుతూ సాయంత్రం వేళల్లో విపరీతంగా వర్షాలు కురవడం వల్ల అసలు ఇది ఏకాలమో అర్థం కాని పరిస్థితిలో అన్నదాతలు కన్నీరు కారుస్తున్నారని వెల్లడించారు. సాగు చేస్తున్నటువంటి పంటలు పూర్తిగా నేలమట్టమై చేతికి దిగుబడి రాక దిగాలు చెందే పరిస్థితి ఎదురౌతుందని, దీని ద్వారా ఆర్థికంగా నష్టపోయే పరిస్థితులు ఎదుర్కోంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**-ప్రభుత్వం నుండి ఆర్థిక సహకారం..**

నిత్యం కురుస్తున్న వర్షాల వల్ల పెట్టిన పెటుబ్బడి రాక రైతులు కన్నీటిపర్యంతమవుతున్న పరిస్థితులు ఎదుర్కోంటున్నామే తప్ప ఏమైనా ప్రభుత్వం నుండి సహకారం అందుతుందేమోనని గంపెడు ఆశతో రైతన్నలు ఎదురుచూస్తున్నారు. కానీ గతంలో వడగండ్ల వర్షాలకు ఆర్థికంగా నష్టపోయినటువంటి అన్నదాతలకు రాష్ట్ర మంత్రులు పర్యటించి కన్నీటి గాధ విన్నారే తప్ప ఎలాంటి భరోసాలను కల్పించలేదు. ఇప్పుడేమో ప్రభుత్వం నుంచి ఆర్థిక సహకారం అందుతుందోనని ఎదురు చూస్తున్నామే కానీ ఎలాంటి ఆశలు లేవనే రైతులు చెప్పుకొస్తున్నారు.

## పాఠశాలను సందర్శించిన విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ సరోజనా దేవి

*చిట్యాల, అక్టోబర్ 20, ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలను విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ సరోజనా దేవి గురువారం సందర్శించారు. పాఠశాలల్లో అమలవుతున్న 'తొలిమెట్టు' అభ్యసన కార్యక్రమాన్ని అడిగి తెలుసుకున్నారు. అలాగే పాఠశాలల్లో 'మన ఊరు మన బడి' నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల్లో పురోగతి పెంచాలని ఆదేశించారు. విద్యార్థుల స్థాయికి అనుగుణంగా పాఠ్య ప్రణాళికలు రూపొందించి విద్యా బోధన చేయాలని తెలిపారు. మధ్యాహ్నం భోజనాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. మండలకేంద్రంలోని మోడల్ స్కూల్‌లో అమలవుతున్న తీరును చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. వారి వెంట స్పెషల్ ఆఫీసర్ లక్ష్మణ్, ఎంఈఓ రఘుపతి, హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు రఘుపతి, ప్రిన్సిపల్ శేఖర్, నవత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిసిఐ నియమాలకు అనుగుణంగా పద్ధతులు అవలంభించాలి

-అసిస్టెంట్ ప్రాజెక్టు పియు మేనేజర్ అక్కల రమేష్

*రేగొండ, అక్టోబర్ 20, ప్రభాతవార్త*



అంతర్జాతీయ స్థాయిలో రైతులకు గర్తింపు పొందాలంటే రైతులందరూ తప్పకుండా బీసిఐ(మంచి పత్తి విత్తనాలను)నియమాలకు అనుగుణంగా పద్ధతులను అమలు చేయాలని అసిస్టెంట్ ప్రాజెక్టు పియు మేనేజర్ అక్కల రమేష్ అన్నారు. కోటంచ గ్రామంలో గ్రా కార్యకర్త కప్పల సంధ్యారాణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరై మాట్లాడారు. మారి స్వచ్ఛంధ సేవా సంస్థ, ప్రజ్వల్ రైతు ఉత్పాదాల సంఘం సంయుక్తంగా నిర్వహిస్తున్నటువంటి బిసిఐ(బెటర్ కాటన్ ఇనిషియేటివ్) ప్రాజెక్టు ద్వారా అమలు చేస్తున్న రైతులందరూ ప్రతి రైతులకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలంటే బీసీఐ నియమ నిబంధనలకు అనుగుణంగా రైతులు పద్ధతులను అమలు చేయడం వల్ల అంతర్జాతీయ స్థాయిలో రైతులకు గుర్తింపు పొందడం జరుగుతుందని అన్నారు. ఈవిధంగా చేయడం వల్ల నేరుగా పత్తి మార్కెటింగ్ గ్రామాలలో రైతుల వద్దకు వచ్చి పత్తిని కొనుగోలు చేస్తారని వివరించారు. కావున రైతులందరూ తప్పకుండా బిసిఐ నియమ నిబంధనలకు అనుకూలంగా పద్ధతులు అవలంభించాలని సూచించారు. రైతులు వరద నీటికి భూసారం కొట్టుకపోకుండా ఉండాలంటే రైతుల యొక్క క్షేత్రాలలో చుట్టూరంగా మొక్కలు నాటుకోవాలని సూచించారు. అలాగే అదనపు ఆదాయం సమకూర్చుకోవాలంటే పండ్ల తోటలను అంతర పంటగా సాగు చేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పబ్బు శ్రీనివాస్, నాయినేని రామారావు, శివాజీ, వేముల భద్రయ్య, శంకర్, గ్రామ రైతులు శంకర్, సంతోష్, భద్రయ్య, రాజు, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భూమిలో పాతిన ఎర్ర జెండాలు

*మొగుళ్లపల్లి, అక్టోబర్ 20, ప్రభాతవార్త*



మండలంలోని పిడిసిల్ల గ్రామానికి చెందిన రైతు వుగునూరి శ్రీనివాస్‌కి చెందిన భూమిలో జిల్లా సహకార బ్యాంకు అధికారులు గురువారం ఎర్రజెండాలు పాతారు. బ్యాంక్ సేల్స్ అధికారి శ్రావణ్ రెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన రైతు శ్రీనివాస్ తనకున్న మూడు ఎకరాల భూమిని బ్యాంక్‌లో తనఖా పెట్టి నాలుగు లక్షల రుణం తీసుకోవడం జరిగిందన్నారు. రుణం చెల్లించాలని రైతుకు పలుమార్లు బ్యాంక్ నోటీసులు, లీగల్ నోటీసులు పంపిన రుణం చెల్లించలేదని, దీంతో సదరు రైతు భూమిని వేలం వేయుటకు భూమిలో ఎర్ర జెండాలు పాతడం జరిగిందని తెలిపారు. వచ్చే నెల 22వ తేదీన మొగుళ్లపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి కార్యాలయంలో భూమిని బహిరంగ వేలం వేయడం జరుగుతుందని తెలి పారు. ఈకార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది నోడల్ ఆఫీసర్ హరిత, పరకాల బ్రాంచ్ మేనేజర్ స్రవంతి, సీఈఓ సాగర్ తదితరులు ఉన్నారు.

# ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలకు ధరఖాస్తులు

### - జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్

*మహబూబాబాద్, అక్టోబర్ 20, ప్రభాతవార్త:*

విధి నిర్వహణలో ప్రాణాలను సైతం అర్పించి దేశానికి సేవ చేసిన పోలీసులను గుర్తు చేసుకుంటూ నేడు పోలీస్ అమరవీరుల దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలకు పాల్గొనాలని కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర విద్యార్థినీ విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలో (తెలుగు, ఉర్దూ, ఇంగ్లీషు) పాల్గొనవలసిందిగా ఆహ్వానిస్తున్నాము. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలను నివారించడంలో పౌరుల పాత్ర అనే అంశంపై వ్యాసరచన ఉంటుందని, అదేవిధంగా డిగ్రీ మరియు ఆపై చదువుకున్న విద్యార్థులకు సైబర్ నేరాలను నిరోధించడంలో పౌరులు మరియు పోలీసుల పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు జరుగుతాయని, ఈ వ్యాసరచనలను ఆన్‌లైన్ ద్వారా ఈ నెల 24 వరకు సమర్పించాలన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన ఉత్తమ మూడు వ్యాసాలకు సంబంధిత పోలీసు సూపరింటెండెంట్ బహుమతి ప్రధానం చేస్తారు. అదేవిధంగా ఈ వ్యాస రచనలను సంబంధిత జిల్లా అధికార సోషల్ మీడి పేజీలలో పోస్టు చేయడం జరుగుతుందన్నారు.



# బ్యాంకులో నగదును మాయం చేసింది

### - సిఎపై పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధితురాలు

*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 20, ప్రభాతవార్త:*

గత ఐదు సంవత్సరాల క్రితం మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వీరారం తండాకు చెందిన బానోత్ బిక్కు అనే కార్మికుడు మృతి చెందగా అతని పేరు మీద కార్మిక శాఖ ద్వారా ఒక లక్ష ముప్పై వేలు మంజూరు కావడంతో ఆ డబ్బులను డ్రా చేయడం కోసం అదే తండాకు చెందిన మెప్మా (వెలుగు)లో సిఏగా పనిచేస్తున్న మాలోత్ పార్వతి అనే వ్యక్తి బిక్కు భార్య బానోత్ శాంతిని గత కొన్ని రోజుల క్రితం బ్యాంకుకు తీసుకెళ్లి సంత కాలు చేయించుకొని లక్ష రూపాయలలో యాభై వేలు తన ఖాతాలోకి మళ్లించి మిగతా యాభై వేలు డ్రా చేయడం జరిగిందని, ఈ విషయాన్ని శాంతి అల్లుడు బ్యాంకు ఖాతా సమాచారాన్ని సేకరించగా లక్ష రూపాయలు విడుదల చేసినట్లు తేలడంతో గురువారం బాధితురాలు బానోత్ శాంతి కుటుంబ సభ్యులతో కలిసి పట్టణ పోలీస్ స్టేషన్‌లో సిఎ పార్వతిపై ఫిర్యాదు చేసి తనకు న్యాయం చేయాలని బాధితురాలు కోరారు.



# పారిశుద్ధ్య కార్మికులకు పనికి తగిన వేతనం ఇవ్వాలి

### - ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్ అక్టోబర్ 20, ప్రభాతవార్త:*

మానవ సమాజంలో ఎవరు చేయని పనులు చేస్తున్న మున్సిపల్ కార్మికులకు పనికి తగిన వేతనాలు ఇవ్వాలని భారత కార్మిక సంఘాల సమైక్య జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ ప్రసన్న రాణికి నాయకులతో కలిసి వినతిపత్రం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఇతర రాష్ట్రాలలో ఇచ్చిన మాదిరిగా వేతనాలు ఎందుకు ఇవ్వరని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ధనిక రాష్ట్రం అని చెబుతున్నప్పటికీ తెలంగాణలో కార్మిక వేతనాలపై 11వ వేతన సంఘం చేసిన సూచనలు బుట్టదాఖలు చేయడం జరిగిందని, కార్మికుల హక్కులను కాలరాస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె. భాస్కర్ రెడ్డి, వెంకన్న, పైండ్ల యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.



# విలేఖరి మృతి చెందడం బాధాకరం

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 20, ప్రభాతవార్త:*

గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్న హన్మకొండ జిల్లా కాజీపేట ప్రాంత ఏబిఎన్ విలేఖరి చిర్రా మధుగౌడ్ మృతి చెందడంతో




గురువారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో ఆయన చిత్రపటానికి జర్నలిస్టుల సంఘాల నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జర్నలిస్టుల నేతలు చిత్తనూరి శ్రీనివాస్, పరకాల రవీందర్ రెడ్డి, చిర్రాగోని ఉదయ్‌ధీర్ మాట్లాడుతూ మధుగౌడ్ అకాల మరణం చెందడం బాధాకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కల్లూరి ప్రభాకర్, కట్ల రాజు, శ్రీనివాసాచారి, భిక్షపతి, చందు, చుక్కల మధు, రంగాచౌదరి, రాంప్రసాద్, వర్మ, రాజు, శ్రీహరి, యాదగిరి, రాధాకృష్ణ, వెంకన్న, సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్, జ్ఞానేందర్, రమేష్, కర్ణాకర్, విష్ణు, యాకూబ్ పాషా, మహేష్, అశోక్, కిరణ్, రవి, రామకృష్ణా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేడు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

### - వేడుకలకు సిద్ధమైన పోలీసు యంత్రాంగం

*మహబూబాబాద్, అక్టోబర్ 20, ప్రభాతవార్త:*

ప్రజల రక్షణ కోసం అనునిత్యం పాటుపడుతూ ప్రాణాలను కోల్పోయిన అమర వీరులను స్మరించుకుంటూ నేడు అమరవీరుల స ంస్మరణ దినో త్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యా లయంలో పోలీస్ అధికారులు స్మారక స్థూపాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కె. శశాంకతో పాటు, ఎస్పీ శరత్ చంద్రపవార్, ఇతర అధికారులు హాజరు కానున్నారని ఎస్పీ కార్యాలయం నుండి గురువారం ఒక ప్రకటన వెలువడింది.



# అనారోగ్యంతో ఆయా మృతి

*కురవి, అక్టోబర్ 20, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో బలపాల గ్రామంలో అంగన్వాడీ సెంటర్ 1



కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న పెండం నర్సమ్మ (80) అస్వస్థతకు గురి కావడంతో మృతి చెందారు. గురువారం మండల కేంద్రంలో బలపాల గ్రామంలో అంగన్వాడీ సెంటర్ 1లో ఆయా అనారోగ్యంతో ఉండగా చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ ఎల్లమ్మ, సర్పంచ్ ముండ్ల ప్రమీల రమేష్ ఆయా మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆయా నర్సమ్మ మృతి వారి కుటుంబానికి తీరని లోటని వారి కుటుంబాన్ని పరామర్శించి ఆమె కుటుంబ సభ్యులకు 20వేల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, సిపిఐ పార్టీ గ్రామ కార్యదర్శి రామగాని రవి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ దృక్పధాన్ని పెంపొందించాలి

### - టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి

*మరిపెడ, అక్టోబర్ 20, ప్రభాతవార్త:*

కాలానుగుణంగా విద్యార్థులకు శాస్త్రీయ దృక్పధాన్ని ఉపాధ్యాయులు పెంపొందించాలి టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం మున్సిపాలిటీ కేంద్రంలో ఆర్‌జెఆర్‌ఎం డిగ్రీ కళాశాలలో ఎం.నాగరాజు అధ్యక్షతన 4వ పిడిఎస్‌యు మండల సభ నిర్వహించగా




ఆయన హాజరై మాట్లాడుతూ పేద మధ్యతరగతి చెందిన విద్యార్థులకు నూతన విద్యావిధానం పేరుతో మూఢనమ్మకాలను పెంపొందిస్తున్నారన్నారు. విద్యార్థుల్లో ఆలోచన శక్తిని, సామాజిక వ్యవస్థను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు ప్రమోద్, తరుణ్, స్వప్న, రాజు, ఉమేష్, అఖిల్ పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# కన్నుల పండువగా శ్రీవేంకటేశ్వరస్వామి పవలింపు సేవ

*గార్ల, అక్టోబర్20 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేట వెంకటేశ్వర స్వామి వారికి అర్చకులు, భక్తులు పవలింపు సేవలు కన్నుల పండువగా జరిపించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడు రోజుల పవలింపు సేవలలో భాగంగా చివరిరోజు బుధవారం రాత్రి ఆలయ అర్చకులు రామాయణం రామాచార్యులుస్వామి, యాదగిరిస్వామి, అమ్మ వారలు స్వామివారికి అభిషేకాలు భక్తిశ్రద్ధలతో జరిపించినారు. సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, శ్రీదేవి, భూదేవి సమేత స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి, పూలమాలలతో ఘనంగా అలంకరించి, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామిని ప్రత్యేక ఊయలలో అలంకరించి గోవిందా హరి గోవిందా... అంటు భక్తులు ఊయలను ఊపుతు పవలింపు సేవలు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని మర్రిగూడెంలో సాక్షాత్తు తిరుపతి శ్రీవెంకటేశ్వర స్వామి వేట మార్గానా వచ్చి వెలసిన వేట వెంకటేశ్వస్వామికి వారం రోజుల పాటు వైభవంగా నిర్వహించిన బ్రహ్మోత్సవాల భాగంగా మండల కేంద్రంలోని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భూదేవి, శ్రీదేవి సమేత శ్రీవారికి మేళతాళాలు సన్నాయిల సప్పుల మద్య పురవీధుల్లో గరుఢసేవలు, ఆలయం ఆవరణంలో పెద్ద రథోత్సవంను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చివరిరోజు బుధవారం రాత్రి కమనీయంగా జరిగిన పవలింపు సేవలో భక్తులు భక్తిశ్రద్ధలతో తిలకించి మోక్షం పొందారు. ఈపవలింపు సేవలతో స్వామి వారి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఆలయ అర్చకులు తెలిపారు. ఈకార్యక్రమంలో మేజర్ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, తిరుమల తిరుపతి దేవస్థాన జిల్లా ప్రచార కమిటి సభ్యులు మాళోత్ రాములు నాయక్, భక్తులు పుల్లఖండం రమేష్‌బాబు, పర్చూరి కుటుంబరావు, రాంబాబు, జక్కుల పాండురంగారావు, వేమిశెట్టి శ్రీనివాస్‌దంపతులు, కనఖరశేఖరం, శ్రీనివాసాగుప్తా, పుల్లఖండంవేణు, కనకమ్మ, రాజమ్మ, కవిత, మహిళభక్తులు, భజన మండలీ, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గుర్తు తెలియని మృతదేహాలు

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 20, ప్రభాతవార్త:*

కొద్దిరోజుల క్రితం మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స నిమిత్తం ఇద్దరు మహిళలు, ఒక మగ వ్యక్తి చేరగా వారు చికిత్స పొందుతూ గురువారం తుది శ్వాస విడిచారని ఆసుపత్రి వైద్యులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. అనంతరం మహబూబాబాద్ పట్టణ పోలీస్ వారు ఆసుపత్రికి వచ్చి గుర్తు తెలియని మృతదేహాలను మార్చురీ యందు భద్రపరచమని ఆసుపత్రి వైద్యులను కోరారు. వీరికి సంబంధించిన వారు ఎవరైనా ఉంటే మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు గానీ లేదా సెల్ నెం. 94407 95238, 94407 95239కి సమాచారం ఇవ్వాలని పట్టణ పోలీసులు కోరారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

నెల్లికుదురు,అక్టోబర్ 20,ప్రభాతవార్త

మండలంలోని మేచరాజుపెల్లి పాఠశాలలో ఎంపిపి ఎర్రబెల్లి



మాదవినవీన్‌రావు చేతుల మీదుగా స్థానిక సర్పంచ్ లక్ష్మిదేవేందర్‌రావుతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం విదా ర్యర్థులకు అనేక పథకాలను ప్రవేశపెట్టి విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందన్నారు.దానిలో బాగంగానే నేడు ఎంపిపిఎస్ విద్యార్థులకు ఉచిత ఏకరూప దుస్తుల పంపిణీ చేసినట్లు తెలిపారు.అదే విదంగా మండలంలోని మదనతుర్తి టీక్యాతండ ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ కొమ్ము అనీల్ చేతుల మీదుగా విద్యార్థులకు దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అయా పాఠశాల ఎచ్ఎంలు,విద్యార్థులు, మదనతుర్తి ఎస్సెమ్సీ చైర్మెన్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

## రుణాలు తీసుకోవడంతోపాటు చెల్లించడం ముఖ్యమే : మేనేజర్ రాజేష్

నెల్లికుదురు,అక్టోబర్ 20,ప్రభాతవార్త

బ్యాంక్‌లో నుండి రుణాలు తీసుకోవడంతోపాటు చెల్లించడం ముఖ్యమేమనని స్థానిక స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ రాజేష్ అన్నారు.బుధవారం బ్యాంక్‌లో విలేకరులతో మాట్లాడుతూ....ప్రభుత్వం అనేక రాయితీలు ఇస్తుందని,ముఖ్యంగా క్రాఫ్‌లోన్ రైతులు ప్రభుత్వం ఇచ్చే అన్ని రాయితీలను పొందాలంటే తాము తీసుకున్న రుణాలను ఎప్పడికప్పుడు రెన్యువల్ చేసుకుంటూ రెగ్యులర్‌గా ఉండాలన్నారు.బ్యాంక్‌లో రుణాలు తీసుకుంటున్నారు తప్పా,చెల్లించాలనే అలోచనలకు రావడం లేదన్నారు.రైతులు తమ రుణాలను రెగ్యులర్‌గా ఉంచుకున్నప్పుడు మాత్రమే ప్రభుత్వం అందించే రుణమాఫీ,బ్యాంక్‌లో రైతులు వేలతో ఇన్సు రెన్సు చేసుకుంటే లక్షల్లో ఇన్సు రెన్సు కవరేజీ వంటి మంచిమంచి అవకాశాలు ఉన్నాయన్నారు.రైతులు ప్రవేట్ వ్యక్తుల వద్ద అధిక మిత్తికి డబ్బులు తీసుకుని వ్యవసాయ పెట్టుబడి పెట్టుకోకుండా,ప్రభుత్వం ఇచ్చే పంటపెట్టుబడితోపాటు బంగారంపై రుణ సదుపాయాన్ని తకు 7వ వడ్డీకే అందిస్తుందన్నారు.బ్యాంక్ ఖాతాదారులైన ప్రతి రైతు తమతమ క్రాఫ్‌లోన్‌ను రెవన్యువల్ చేసుకోవాలని,అతరువాతనే కొత్త రైతులకు రుణాల గురించి చేయాలని,ఖాతాలు క్లియర్‌గా ఉన్న రైతులకు బ్యాంక్ గుర్తించి రుణాలు ఇస్తుందని తెలిపారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నర్సింహులపేట,అక్టోబర్ 20,ప్రభాతవార్త



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్థానిక సర్పంచ్ వేముల రజితారెడ్డి అన్నారు .గురువారం మండల కేంద్రంలోని పిఎచ్‌సీ ఆధ్వ ర్యంలో బోదకాలు నివారణకు మందుల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ ..తెలంగాణ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిపెట్టి, ఇంటింటి సర్వే చేయిస్తు న్నారని,దానిలో బాగంగా ఉచిత మందుల పంపిణీ చేస్తు,ప్రజల ఆరోగ్య సంక్షేమాన్ని పట్టించుకున్న ముఖ్య మంత్రి కేసిఅర్ ప్రజల హృదయాల్లో నిలుసు న్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు మేరీ,కృష్ణవేణి,అశావర్కర్లు జ్యోతి,వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

## తహశీల్దార్‌గా వివేక్ విదుల్లో చేరిక

నర్సింహులపేట,అక్టోబర్ 20,ప్రభాతవార్త



మండలానికి నూతన తహశీల్దార్‌గా వివేక్ గురువారం బాద్యతలు చేపట్టారు.గతంలో ఇక్కడ తహశీల్దార్‌గా విదులు నిర్వహించిన విజయ్‌కుమార్ నూతనంగా ఏర్పాటైన మండలం సీరోల్‌కు బదిలి కావడంతో తహశీల్దార్‌గా విదుల్లో చేరారు.

## ఉచిత చేప పిల్లల పంపిణీ

పెద్దవంగర,అక్టోబర్ 20,ప్రభాతవార్త

మత్స్యకారుల ఆర్థిక బలోపేతానికే సీయం కేసీఆర్ ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టారని ఎంపిపి ఈదురు రాజేశ్వరిఐలయ్య అన్నారు.గురువారం మండల కేంద్రంలోని చిట్యాల,బోమ్మకల్ గ్రామాలలో



స్థానిక సర్పంచ్‌లు ,ముధిరాజ్ సంఘం అధ్వర్యంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.రాష్ట్ర ఏర్పాటు అనంతరం తెలంగాణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయని వివరించారు.గతంలో సాటు నీటి కోసం రైతులు ఎన్నో కష్టాలు చవిచూశారని గుర్తు చేశారు.మంత్రి ఎర్రబెల్లి దయాకర్ సమాకారంతో మండలంలోని ప్రతి కుటుంబానికి వంద శాతం సబ్సిడితో ఉచితంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. మండలంలోని చెరువులలో 11లక్షల 80వేల చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేశామన్నారు.అనంతరం గ్రామంలోని బోధకాల నివారణ మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, నాయకులు శ్రీధర్,వెంకన్న,హన్మంతు,నాగయ్య, కుమారస్వామి ,శ్రీనివాస్ ,శ్రీహరి,కోమరెల్లి,సోమన్న,వీరయ్య,హరిష్,శ్రీశైలం,శంకర్,ఎల్లయ్య,అశోక్,ఎ సోమేశ్వర్,గీత,సునీత,చంద్రకళ,శోభ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీలు

పెద్దవంగర,అక్టోబర్ 20,ప్రభాతవార్త

పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఎస్ఐ రీయాజ్ పాషా ఆధ్వర్యంలో



వ్యాసరచన పోటిలను నిర్వహించారు.అక్టోబర్ 21వ తేది నుండి 31తేదీ వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణతో పాటు పోలీస్ ప్లాగ్ డే పేరుతో పది రోజులపాటు ప్రజల భాగస్వామ్యంతో మండల వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు జిల్లా పోలీస్ శాఖ పిలుపు మేరకు నిర్వహించాలని ఆయన నిర్ణయించామన్నారు.ఈ పోటీలలో పాల్గొన్నా విద్యార్థులకు మొదటి,ద్వితియ బహూమతులను శుక్రవారం ఉదయం ప్రధానం చేస్తా మన్నారు. అంతేకాకుండా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు జనరల్ నాలేడ్జ్‌పై క్విజ్ పోటీలు నిర్వహిస్తామని హ్యూమన్ రైట్స్ మండల అధ్యక్షుడు కుమ్మారి రామ్మూర్తి అన్నారు.మండలంలోని అయిదు జడ్పీ ఉన్నత పాఠశాలతోపాటు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# తొర్రూరు వార్త

## ఫైలేరియా నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### - మండల వైద్యాధికారి వేద కిరణ్

దంతాలపల్లి, అక్టోబర్ 20, ప్రభాతవార్త:

సమాజంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటిస్తూ ఫైలేరియా నివారణకు కృషి చేయాలని మండల వైద్యాధికారి వేద కిరణ్ అన్నారు.



గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రంలో ఫైలేరియా నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బోదకాలు రోగులకు మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్యారోగ్య సిబ్బంది ఇప్పటికే గ్రామాలలో బోదకాల బాధితులకు మందుల పంపిణీ చేయడం జరుగుతుందని అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఫ్రైడే డ్రైడే కార్యక్రమం కూడా చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది బాలాజి నాయక్, సత్యనారాయణ, చలపతి, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ నియామకపత్రం అందచేసిన కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

పశుసంవర్ధకశాఖలో కార్యాలయ సబార్డినేట్‌గా ఉద్యోగ నియామక పత్రాన్ని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య కలెక్టర్ కార్యాలయంలో గురువారం శాకంపల్లి స్వామికి అందచేశారు. బచ్చన్నపేట మండలం లింగంపల్లికి చెందిన శాకంపల్లి సాత్మా రాములు తీవ్రవాదుల చేతిలో మృతిచెందినందున అతని కుమారుడైన శాకంపల్లి స్వామికి ఉద్యోగ అవకాశం కల్పించాలని హైకోర్టు ఆదేశించినందున ఈ మేరకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో కారుణ్య నియామకం కింద పశుసంవర్ధకశాఖలో కార్యాలయ సబార్డినేటర్‌గా ఉద్యోగ అవకాశాన్ని కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి మన్సూరి పాల్గొన్నారు.



## ఫైలేరియా, చక్కెర వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలి

### ఎమ్మెల్యే రెడ్యా నాయక్

చిన్నగూడూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త

ఈ నెల 20వ తేదీన ఫైలేరియా వ్యాధి నివారణ దినోత్సవ సందర్భంగా 20, 21, 22 తేదీల వరకు ఫైలేరియాకు సంబంధించిన మందులను పంపిణీ చేయాలని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఉగ్గంపల్లి గ్రామంలో నాన్ కమ్యూనిక బుల్ డిసీజ్ (ఎన్‌సిడి) బిపి, షుగర్ వ్యాధికి సంబంధించిన మందుల కిట్లను రోగులకు ఎమ్మెల్యే రెడ్యానాయక్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రంగా ఉంటేనే మన ఆరోగ్యం బాగుంటుందని, దానిని ప్రతి ఒక్కరు ఆచరించి మన ఆరోగ్యాన్ని మనమే మంచిగా చూసుకోవాలన్నారు. అదేవిధంగా అకాల వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదముంది కావున ప్రతి ఒక్కరు ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి కర్ణాకర్, సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం భారతి, ఆశావర్కర్లు జ్యోతి, నిర్మల, అంగన్వాడీ టీచర్లు, టీఆర్ఎస్ నాయకులు కొమురెల్లి, మహిళలు, గ్రామస్తులు, పాల్గొన్నారు.



# ట్రైకార్ లోన్ రాకుండా చేసారు

## కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

## గిరిజన ఉన్నతవిద్యావంతుడి ఆవేదన

## జిల్లా కలెక్టర్‌కు, డిపిఓకు ఫిర్యాదు

*గూడూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త*

ఉన్నత విద్యావంతుడైన ఓ గిరిజన యువకుడి ఆవేదన ఇది. ప్రభుత్వ కొలువు లేక నిరుద్యోగిగా ఉన్న తాను స్వయం ఉపాధి కోసం బ్యాంకు రుణం పొందే అవకాశం వచ్చినా కొందరు అధికారుల వ్యవహార శైలి వల్ల అది కూడా దక్కని పరిస్థితి ఉందని వాపోతున్నాడు. తనకు జరిగిన అన్యాయంపై విచారణ జరిపి భాధ్యులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత శాఖ అధికారులను వేడుకుంటూ వినతిపత్రాలు అందజేసాడు. మండలంలోని గుండెంగ గ్రామానికి చెందిన బోడ అశోక్ (ఎం.ఎ, బిఇడి) తనకు జరిగిన అన్యాయాన్ని స్థానిక విలేకరులకు ఏకరవు పెట్టాడు. మండలంలో ఎస్టీ కార్పోరేషన్ ద్వారా 2020-21 సంవత్సరానికి స్వయం ఉపాధి పథకం కింద ట్రైకార్ రుణాల మంజూరికి ఎనిమిది మాసాల క్రితం ఎంపిక ప్రక్రియ చేపట్టారు. ఇందులో భాగంగా గుండెంగ గ్రామానికి కూడా 15 యూనిట్లు మంజూరు కాగా ధరఖాస్తుదారుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో మార్చి 2న గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో డ్రా పద్ధతి ద్వారా 15 మంది లబ్ధిదారులను ఎంపిక చేసారు. ఇందులో ధరఖాస్తుదారుడుగా ఉన్న అశోక్ పేరు కూడా ఉంది. ఆ తర్వాత ఎంపికైన లబ్ధిదారుల జాబితాను మండల పరిషత్ పంపించడం, అక్కడి నుండి ఐటిడిఎకు ఈ జాబితాను పంపించగా మంజూరు ఉత్తర్వులు కూడా రావడం జరిగింది. అయితే లక్కీ డ్రా ద్వారా ఎంపికైన తనకు రుణం మంజూరు అవుతుందని ఎదురు చూసిన అశోక్ ఆశలు అడియాసలయ్యాయి. ట్రైకార్ యూనిట్ల లబ్ధిదారుల జాబితాలో తన పేరు లేదని తెలుసుకున్న అశోక్ నిర్ఘాంతపోయాడు. ఎంపికైన అభ్యర్థుల పేర్లను మంజూరు కోసం అన్‌లైన్ చేస్తున్న సమయంలోనే తన పేరు లేకుండా చేసినట్లు గుర్తించిన అశోక్ తనకు జరిగిన అన్యాయంపై ఉన్నతాధికారులను ఆశ్రయించాడు.



ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ గ్రామపంచాయతి కార్యదర్శి కారణంగానే తన పేరు లబ్ధిదారుల జాబితాలో లేకుండా పోయిందని, ఈ విశయం గుర్తించిన తర్వాత కార్యదర్శిని నిలదీస్తే తన వల్లనే పొరపాటు జరిగిందని అంగీక రించి దీనిపై రాద్ధాంతం చేయవద్దంటూ బ్రతిమిలాడాడని తెలిపాడు. మండల పరిషత్ కార్యాలయంలో ఉన్న గ్రామసభ తీర్మానంలో తన పేరు ఉన్నప్పటికీ రుణం మంజూరు కాలేదని వాపోయాడు. గ్రామానికి కేటాయించిన యూనిట్లు 15 అయితే తీర్మానంలో 17 మంది పేర్లు పంపించారని, తీర్మానంలో ఉన్న పేర్ల జాబితాలో తనది 13వ పేరుగా ఉందని తెలిపాడు. కావాలని తన పేరు ఎగురగొట్టి వేరొకరికి మంజూరు చేసి రాజకీయం చేస్తున్నారని ఆరోపించాడు. జరిగిన వ్యవహారంపై విచారణ జరిపి భాధ్యుడైన కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు, జిల్లా పంచాయతి అధికారికి, మండల పరిషత్ అభివృద్ధి అధికారికి వినతపత్రాలు సమర్పించినట్లు అశోక్ తెలిపాడు.

# ఎఫ్ఆర్సీలు సర్వే బృందాలకు సహకరించాలి

## జిల్లా కలెక్టర్ శశాంక

*గంగారం, అక్టోబర్ 20, ప్రభాతవార్త*

అటవీ హక్కుల చట్టం ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి హక్కు పత్రాలు అందించే విధంగా ఎఫ్ఆర్సీ కమిటీలు సర్వే బృందాలకు సహకరించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక కోరారు. పోడు భూములకు హక్కు పత్రాలు జారీ చేసేందుకు జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న సర్వేలో భాగంగా ఏజెన్సీలోని గంగారం మండలంలో కొనసాగుతున్న సర్వే ప్రక్రియను కలెక్టర్ గురువారం పరిశీలించారు. మండలంలోని తిరుమలగండి గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడ జరుగుతున్న సర్వేను పరిశీలించి ఎఫ్ఆర్సి ప్రతినిధులకు, సర్వే బృందాలకు కలెక్టర్ పలు సూచనలు జారీ చేసారు. ఎఫ్ఆర్సి వారు సర్వే ప్రక్రియను క్షుణ్ణంగా పరిశృలించి సర్వే బృందానికి సహకరించాలని, ఆ తర్వాత చట్ట ప్రకారం నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని అన్నారు. సాక్షాధారాలను పకడ్బందీగా సరి చూడాలని, ఇప్పటికే చేపట్టిన క్షేత్రస్థాయి సర్వే ప్రక్రియను పూర్తిస్థాయిలో ఆన్‌లైన్ చేయాలని, రెవెన్యూ, అటవీశాఖ, మండల పరిషత్ అధికారులు సంయుక్తంగా ఈ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేసి నివేదికలను గ్రామసభలకు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి బాలరాజు, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ సూర్యనారాయణ, ఎఫ్ఆర్వో ఎండి వజాహత్, ఎఫ్ఆర్సీ సభ్యులు, స్థానిక సర్పంచ్ పాల్గొన్నారు.



# నేడు బొల్లెపెల్లిలో హోమియో వైద్య శిబిరం

*గూడూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త*

ఈనెల 21న ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని బొల్లెపెల్లి గ్రామపంచాయతి కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించనున్న ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గూడూరు హోమియో డిస్పెన్సరీ అధికారులు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు హోమియో వైద్య శిబిరం సమాచారాన్ని ప్రజలకు అందించేందుకు ఈనెల 18 నుండి గురువారం వరకు మూడు రోజులు మండలంలోని వివిధ గ్రామాలలో డిస్పెన్సరీ అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించారు. ఆయా కుటుంబాల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారిని గుర్తించి శిబిరానికి రావాల్సిందిగా కోరారు. ఈ శిబిరంలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేయడం జరుగుతుందన్నారు. సర్వే కార్యక్రమంలో వైద్యాధికారిణి ఆర్.రజిత, సిబ్బంది అన్సర్, పద్మ, ఇందుమతి, సంజీవరావు, మనోహర్ పాల్గొన్నారు.



# కూతురును కోల్పోయిన విఆర్ఎకు సాయం

*గూడూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త*

కూతురును కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న మహిళా విఆర్ఎను తోటి విఆర్ఎలు ఓదార్చి పెద్ద మొత్తంలో ఆర్థికసాయమందించిన సంఘటన గురువారం గూడూరు మండలంలో జరిగింది. మండలంలోని సీతానాగారం గ్రామానికి చెందిన విఆర్ఎ తాటి సుహాసిని కూతురు రెండేళ్ల చిన్నారి స్మైలీ ఈనెల 16న అనారోగ్యంతో మృతి చెందింది. రెండు మాసాలుగా సమ్మెలో ఉండి వేతనాలు లేకుండా కష్టకాలంలో ఉన్న సమయంలోనే కూతురిని పోగొట్టుకున్న సుహాసినికి ధైర్యం చెప్పేందుకు తోటి విఆర్ఎలు ముందుకొచ్చారు. మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఈ సంఘటనపై స్పందించిన విఆర్ఎలు తలాకొంత వేసుకొని సేకరించిన రూ.1.23 లక్షల మొత్తాన్ని గురువారం సుహాసినికి అందజేసారు. సమ్మె కాలంలో తమతో పాటు శిబిరంలో గడిపిన చిన్నారి స్మైలీని గుర్తు చేసుకొని భాధపడ్డారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎల జెఎసి రాష్ట్ర కార్యదర్శి దాదేమియా, శిరీషారెడ్డి, రఫీ, జిల్లా చైర్మన్ బెజ్జం భరత్‌కుమార్, కోకన్వీనర్ దారావత్ జుంకీలాల్, దూకుంట్ల శ్రీనివాస్, ప్రభాకర్, రాజశేఖర్, సతీష్, కర్ణకంటి రాజేష్ పాల్గొన్నారు.






# వాహనాల వేలం ద్వారా రూ.5.59 లక్షలు

*గూడూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త*

వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాల బహిరంగ వేలం ద్వారా రూ.5.59 లక్షలు ఆదాయం సమకూరినట్లు గూడూరు ఎక్సైజ్ సిఐ ఎన్.భిక్షపతి తెలిపారు. గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో బెల్లం, గుడుంబా అక్రమ రవాణా కేసులకు సంబంధించి సీజ్ చేసిన రెండు కార్లు, మూడు ఆటోలతో పాటు మొత్తం 25 వాహనాలకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈనెల 19న బహిరంగ వేలం నిర్వహించడం జరిగిందన్నారు. ఎక్సైజ్ సూపరిండెంట్ బి.కిరణ్ సమక్షంలో ఈ వేలం జరిగిందన్నారు. గూడూరు, హన్మకొండ, భూపాలపల్లి, నర్సంపేట ప్రాంతాలకు చెందిన దాదాపు 150 మంది వరకు ఈ బహిరంగ వేలంలో పాల్గొనగా 19 వాహనాలను వేలం ద్వారా అమ్ముడుపోయాయని తెలిపారు. వేలం ద్వారా ఈ వాహనాలకు రూ. 5,58,900లు ధర లభించిందని, ఇందులో జిఎస్‌టి రూపంలో రూ. 97,038లు ప్రభుత్వానికి ఆదాయం సమకూరిందన్నారు. బహిరంగ వేలం కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగడానికి సహకరించిన వారందరికీ సిఐ కృతజ్ఞతలు తెలిపారు.



# మండల కేంద్రంలో మరో బ్యాంక్ ఏర్పాటు చేయాలి

*కొత్తగూడ అక్టోబర్ 20 ప్రభాతవార్త*

మండల కేంద్రంలో మరో బ్యాంక్‌ను ఏర్పాటు చేయాలని లంబాడి ఐక్యవేదిక రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రెటరీ బానోతు యాకస్వామినాయక్ అన్నారు. గురువారం ఇండియన్ బ్యాంక్‌లో ప్రతిరోజు ప్రజలు ఆధిక సంఖ్యలో రావడంతో బ్యాంక్ సేవలు అందినా చాలవరకు వెనుతిరిగి పోతున్నారని దానికి కారణం బ్యాంక్‌లో నెట్‌వర్క్ అప్పుడప్పుడు పనిచేయక పోవడంతో ఉదయం 10 గంటలనుండి సాయంత్రందాక పడిగాపులు ప్రజలు చేయల్సి వస్తుందని అన్నారు. మండలంలో ఒకటే ఇండియన్ బ్యాంక్ కొన్ని ఎండ్లనుండి ఇక్కడి ప్రజలకు సేవలు అందిచినప్పటికి ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తుందని అందుకు ప్రభుత్వం స్పందించి మండల కేంద్రంలో ఇంకో బ్యాంక్ ఏర్పాటు చేసినట్లైతే ప్రజలు బ్యాంక్ సేవలు సులువుగా వినియోగించుకుంటారని అన్నారు.



# టీఆర్ఎస్ నాయకుడిని భారీమెజార్టీతో గెలిపించాలి

## -మునుగోడు ప్రచారంలో లింగాలఘణపురం టీఆర్ఎస్‌నాయకులు

*లింగాలఘణపురం, అక్టోబరు 20, ప్రభాతవార్త:*

మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికల్లో భాగంగా సరంపేట గ్రామ ఇన్‌చార్జిలు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశానుసారం టీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని లింగాలఘణపురం మండలానికి చెందిన టీఆర్ఎస్ నాయకులు గురువారం ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా టీఆర్ఎస్‌పార్టీ అభ్యర్థి గెలిపించాలని వారు కోరారు. ప్రచార కార్యక్రమంలో నియోజకవర్గ వర్క్ కమిటీ అధ్యక్షుడు బొల్లంపల్లి నాగేందర్, నవాబుపేట ఎంపీటీసీ తీగల సిద్దుగౌడ్, తీగల శ్రీనివాస్, బొల్లంపల్లి మహేందర్, చింతల వెంకన్న, కోతిరాజు, గండి శ్రీను, ఉపేందర్, స్థానిక టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేటికే 8వ గనిలో రక్షణ పక్షోత్సవాలు

**భూపాలపల్లి, అక్టోబర్ 20, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియాలోని కేటికే 8వ గనిలో రక్షణ పక్షోత్సవాలను గురువారం నిర్వహించారు. 53వ రక్షణ వార్సికోత్సవాలను పురస్కరించుకొని స్థానిక కేటికే 8వ గనిలో గ్రూప్ ఆఫ్ ఏజంట్ వెంకట్రామిరెడ్డి అద్యక్షతన రక్షణ వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంకు రక్షణ బృందం కన్వీనర్ జీఎం క్వాలిటి కే వెంకటేశ్వర్‌రావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ రక్షణ అంటే ప్రమాదంను నివారించటంతో పాటు పరిపూర్ణమైన ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపుతూ సుఖ సంతోషాలతో జీవించడమే అన్నారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు రక్షణ సూత్రాలను పాటించాలని సూచించారు. గనులలో రక్షణపై అవగాహన పెంచటం కోసం అనేక చర్యలు చేపడుతున్నప్పటికి ప్రతి ఏటా రక్షణ వారోత్సవాలను నిర్వహించటం జరుగుతుందని, ఇందులో భాగంగా ఈనెల 17 నుండి 28 వరకు భూపాలపల్లి ఏరియాలో వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఎస్ఎంపి నియమ నిభంధనలను పాటిస్తూ ప్రమాదాలను నివారించాలని సూచించారు. ప్రతి ఏటా ఆయా గనులలో రక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. అనంతరం గనిలోని వివిధ విభాగాల్లో పని చేస్తూ ఉత్తమ ప్రతిభ కనబరచిన ఉద్యోగులకు ఈ సందర్భంగా బహుమతులను అందజేశారు. రక్షణ తనిఖీ బృందంకు స్కౌట్స్ అండ్ గైడ్స్ పార్టీ సా ్వగతం పలుకగా, రక్షణకు సంబందించిన లఘు నాటికను అడిచర్ల శ్రీనివాస్ బృందం ప్రదర్శించగా పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో తనిఖీ బృందం సభ్యులు వి శ్రీనాథ్, పి మురళీక్రిష్ణ, సిహెచ్ శ్రీనివాసులు, ఓంప్రకాష్, అమర్‌నాథ్‌రెడ్డి, తోట సత్యనారాయణ, వర్క్‌మెన్ ఇన్స్‌పెక్టర్‌లు సయ్యద్ అయాజుల్లా, వి శ్రీనివాస్, ఎండి ఖరీం, ప్రాజెక్టు ఆఫీసర్ రాజశేఖర్, ప్రాజెక్టు ఇంజనీర్ విశ్వనాథ్ వెల్ఫేర్ ఆఫీసర్ సాయిక్రిష్ణ యూనియన్ నాయకులు కొక్కుల తిరుపతి, మొటపలుకుల రమేష్, ఫిట్ సెక్రటరీలు రాంచందర్, ఎల్ శంకర్‌లు పాల్గోన్నట్లు అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు.



## ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలి



**జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:**

ధాన్యం కొనుగోలుకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు వచ్చే ప్రాంతాలలో ముందుగా కేంద్రాలను ఏర్పాటుచేస్తూ అంచెలంచెలుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేయాలన్నారు. జిల్లాలో రెండులక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు అంచనాలు పెట్టుకోవడం జరిగిందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేటప్పుడు రైతులను దృష్టిలో ఉంచుకుని తాగునీరు, విద్యుత్‌సరఫరా వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఫ్లెక్సీలు ఏర్పాటుచేస్తూ తగిన సమాచారం ప్రదర్శింపచేయాలన్నారు. ఎఫ్‌సీఐ నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని అందించేందుకు రైతులు తెచ్చిన ధాన్యాన్ని పరిశుభ్రంగా ఉండేలా ప్యాడీ క్లీనర్లను ఏర్పాటు చేయాలన్నారు. వేయింగ్ మిషన్లు మాయిశ్చర్ మీటర్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. తేమ 17శాతంతో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, ధాన్యాన్ని లారీల ద్వారా తరలించాలన్నారు. రవాణాలో హమాలీల కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. కావాల్సిన గన్నిబ్యాగులను ముందస్తుగా అందించాలని సివిల్‌సప్లయ్ జిల్లా మేనేజర్‌ను ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా మార్కెటింగ్ అధికారి చర్యలు తీసుకోవాలన్నారు. ఇతర ప్రాంతాల నుంచి ధాన్యం జిల్లాలోకి రాకుండా చెక్‌పోస్టుల ద్వారా చర్యలు తీసుకుంటామన్నారు. ఉన్నతాధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి పర్యవేక్షించాలన్నారు. సమన్వయంతో ధాన్యం కొనుగోళ్లను చేపట్టాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, ఏసీపీ దేవేందర్‌రెడ్డి, డీఆర్‌డీఏ పీడీ జి.రాంరెడ్డి, ఆర్డీవో మధుమోహన్, సహకార శాఖ అధికారి కిరణ్‌కుమార్, పౌరసరఫరాల అధికారిణి రోజారాణి, సివిల్‌సప్లయ్ జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటనారాయణగౌడ్ పాల్గొన్నారు.

### జాతీయ పంచాయితీ

## అవార్డులకు ప్రతిపాదనలు సిద్ధం

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక**

**మహబూబాబాద్, అక్టోబర్ 20, ప్రభాతవార్త:**

జాతీయ పంచాయితీ అవార్డులకు ప్రతిపాదనలు సిద్ధం త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవార్డుల ఎంపికకు ప్రాధాన్యత రంగాల్లో ప్రగతిని సూచించాలని 113 ప్రశ్నలకు సమాధానాలు సమర్పించాలన్నారు. అదేవిధంగా పారామీటర్స్ ప్రకారం చేపట్టిన ప్రగతిని, పేదరిక నిర్మూలన, ఆరోగ్యం, బాలవికాస్, మహిళా సాధికారిత, పచ్చదనం పరిశుభ్రత, మౌళిక సదుపాయాలు, సామాజిక భద్రతకు సంబంధించిన ప్రశ్నలకు సమాధానాలను సంబంధిత జిల్లా అధికారులు, ఎంపీడీవోల సహకారంతో సవివరంగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అధికారులు రమాదేవి, సన్యాసయ్య, సాయిబాబా, నర్మద, జిల్లా వైద్యాధికారి హరీష్ రాజ్, ఎంపీడీవోలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఫైలేరియా నివారణకు కృషి చేయాలి



**జిల్లా మానిటరింగ్ అధికారి డా॥ అంబరీష**

**తొర్రూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త:**

రెండు సంవత్సరాల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరు ఫైలేరియా మందులను వేసుకోవాలని జిల్లా మానిటరింగ్ అధికారి డా॥ అంబరీష మరియు జిల్లా ఉప వైద్యాధికారి గుండాల మురళీధర్ అన్నారు. గురువారం మండలంలోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో ఫైలేరియా బాధితులకు మందులు పంపిణీ చేశారు.

అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాంచంద్రయ్య, మున్సిపల్ కమీషనర్ గుండె బాబు, డా॥ నిరాజ్, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై కలెక్టర్ సమీక్ష



**భూపాలపల్లి, అక్టోబర్ 20, ప్రభాతవార్త**

వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా సమీక్ష నిర్వహించారు. గత సెప్టెంబర్ మాసంలో పురోగతి, ఇతర వైద్య సౌకర్యాలు తదితర అంశాలపై డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ శ్రీరాం, 100 పడకల ఆసుపత్రి సూపరెండెంట్ డాక్టర్ సంజీవయ్య, ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు.

## ఆర్ఎన్ఆర్ చొరవతో రోడ్డు మరమ్మతు పనులు



**భూపాలపల్లి, అక్టోబర్ 20, ప్రభాతవార్త**

గణపురం మండల కేంద్రం నుండి నగరంపల్లి, పరశురాంపల్లి, అప్పయ్యపల్లి, ధర్మరావుపేట, బస్వరాజుపల్లి, వెంకటేశ్వరపల్లి, కొండాపూర్ వెళ్లే రోడ్డు గుంతలుగా మారి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న వైనంను గురి ్తంచిన ప్రజా సేవకుడు, సేవాదళ్ వ్యవస్థాపకుడు కేవి రాంనర్సింహారెడ్డి గురువారం మరమ్మత్తు పనులను చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న విద్యార్థులు ఆర్ఎన్ఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## కేసీఆర్ కృషితో పల్లెలకు మహర్ధశ

**జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్**



**తొర్రూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో పల్లెలు అభివృద్ధి చెందుతున్నట్లు జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని వెలికట్టె గ్రామంలో సిఆర్ఆర్ నిధుల కింద మంజూరైన నగదుతో సిసి రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి నుండి చెరువు కట్ట వరకు సిసి రోడ్డు చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో నియోజకవర్గం ప్రగతిపథంలో నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాములు, ఉపసర్పంచ్ ఢీకొండ యాకన్న, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

**కాటారం, అక్టోబర్ 20, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని చిదినేపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాటశాలలో గురువారం విద్యార్థులకు ఏకరూప దుస్తులను మండల నోడల్ అధికారి మీస రాజమల్లయ్య అందజేశారు. ఉపాధ్యాయులు బోధన నైపుణ్యాభివృద్ధి పరిపాలనలో భాగంగా ప్రభుత్వం ద్వారా వచ్చిన ఏకరూప దుస్తులను విద్యార్థులకు అందజేసినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్‌పిలు సత్యం, తిరుపతి, రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.సురేష్, ఉపాధ్యాయురాలు కావేరి పాల్గొన్నారు.